AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

aashithanews | akshithateluguda ily


మంగళవారం 21, ఏప్రిల్ 2026 | సంపుటి : 16 సంచిక : 142 | పేజీలు : 11 | వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్




# మళ్లొచ్చేది మనమే

- అన్నింటా దరిద్రం తాండవం
- వెయ్యి జన్మలెత్తిన కేసీఆర్ చావడు
- అన్నదమ్ముల్లా కలిసి పని చేద్దాం
- జీవన్ రెడ్డి గుండె ధైర్యమున్నోడు
- బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జీవన్ రెడ్డి
- మళ్లీ తెలంగాణ ఉద్యమ పరిస్థితులు
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ మోసం
- రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులకు మొదలుకుని అందరికి
- జగిత్యాల సభలో కేసీఆర్ విమర్శలు





**జగిత్యాల, అక్షిత బ్యూరో:** తెలంగాణ ఉద్యమం నాటి పరిస్థితులు మళ్లీ దాపురించాయని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్యలన్నీ చుట్టుముట్టాయని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వ్యాఖ్యానించారు. తెలంగాణ పునర్నిర్మాణ మహాయజ్ఞంలో అందరూ కలసి రావాలని పిలుపుపిచ్చారు. ఏ వర్గం కూడా ఇప్పుడు సంతోషంగా లేరని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హావిలతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు మొదలుకుని అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ప్రాజెక్టులను పడావు పెట్టారని అన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసమే బీఆర ఎస్‌లో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చేరారని తెలిపారు. 45 ఏళ్ల నుంచి జీవన్‌రెడ్డితో తమకు స్నేహం ఉందని ప్రస్తావించారు. సోమవారం జగిత్యాలలో కేసీఆర్ పర్యటించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ సమక్ష్యంలో జీవన్‌రెడ్డి బీఆరఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రసంగించారు. రెండేళ్లలో ఒక్క నిర్మాణాత్మక పని కూడా కాంగ్రెస్ చేపట్టలేదన్నారు. ఉద్యమనాటి పరిస్థితులు మళ్లీ దాపరించాయని, ఎరువుల బస్తాలకు మళ్లీ క్యూలో చెప్పులు పెట్టాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. కరెంట్ ఆగం అయ్యిందని, మిషన్ బగీరథ మూలన పడిందన్నారు. పెట్టిన ఇల్లులాగా ఉన్న తెలంగాణను అప్పగి-తే సర్వనాశనం చేశారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పేరు ఎక్కడా ఎత్తకుండా కాంగ్రెస్ పాలనపై ధ్వజమెత్తారు. తెలంగాణ రాకముందు ఈ ప్రాంతంలో భయంకర పరిస్థితులు ఉండేవని కెసిఆర్ వ్యాఖ్యానించారు. గతంలో తెలంగాణ పదం పలకడానికే భయపడే రోజులు ఉండేవని పేర్కొన్నారు. భిన్న రాజకీయ పార్టీల వల్లే జీవన్‌రెడ్డి, తాము వేర్వేరుగా పనిచేశామని అన్నారు. జీవన్‌రెడ్డి గుండెధైర్యంతో నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.జీవన్‌రెడ్డిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని వెల్లడించారు. ఆయన ప్రజాజీవితం ఎంతోమందికి ఆదర్శమని ప్రశంసించారు. జీవన్‌రెడ్డి చేరికతో బీఆరఎస్‌కు ఊపు వస్తోందన్నారు.జీవన్‌రెడ్డితో కలిసి అన్నదమ్ముల్లా పనిచేస్తామని వివరించారు. బీఆరఎస్ ప్రధాన కార్యదర్శిగా జీవన్‌రెడ్డికి తక్షణ బాధ్యతలు ఇస్తామని స్పష్టం చేశారు. కరీంనగరే కాదని.. చుట్టుపక్కల జిల్లాల్లోనూ జీవన్‌రెడ్డి పనిచేయాలని సూచించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆరఎస్ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీవన్‌రెడ్డి కీలక బాధ్యతల్లో ఉంటారని పేర్కొన్నారు. తెలంగాణ పదాన్నే నిషేధించే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. మన నీళ్లు, వనరులను దోపిడీ చేశారని ధ్వజమెత్తారు. కొన్ని పార్టీల తీరుతో ఆవేశం, దు:ఖం వచ్చేదని చెప్పుకొచ్చారు. పాలమూరు లాంటి జిల్లాల్లో 90 శాతం వలసలే ఉన్నాయని ప్రస్తావించారు. గంజి కేంద్రాలు పెట్టిన అధ్వాన స్థితికి తెలంగాణను చేర్చారని తెలిపారు. కరెంట్ లేదు.. నీళ్లు లేవు.. దారుణ పరిస్థితులు ఉండేవని అన్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు చంద్రబాబు కరెంట్ ఛార్జీలు పెంచారని చెప్పారు. కరెంట్ ఛార్జీలపై నిరసన తెలిపితే బషీర్‌బాగ్‌లో కాల్చి చంపారని విమర్శించారు. బషీర్‌బాగ్ ఘటనతోనే తెలంగాణ జెండా పట్టుకుని ఉద్యమం చేశానని ప్రస్తావించారు. బక్కపలచనోడు, ఇతనితో ఏమవుతుందని హేళన చేశారని గుర్తు చేశారు. మొక్కవోని దీక్షతో

మిగతా 2లో..



## రూ.198 కోట్లతో
# ఆలయ అభివృద్ధి

- ప్రాజెక్టు భద్రత భవిష్యత్తుపై కార్యాచరణ
- కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం
- కాళేశ్వరం విస్తరణకు రేవంత్ శంకుస్థాపన

**భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమి పూజ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులపై

మిగతా 2లో..



# శాంతి చర్చల్లో ప్రతిష్టంభన

- చర్చలకు రావడం లేదని తేల్చిన ఇరాన్

**టెహ్రాన్, ఏప్రిల్ 20 :** పాకిస్థాన్ వేదికగా అమెరికా-ఇరాన్ మధ్య సోమవారం జరగాల్సిన రెండో దఫా శాంతి చర్చలు ఆగిపోయాయి. చర్చలకు రావడం లేదని ఇరాన్ స్పష్టం చేసింది. యూఎస్ నౌకాదళం తమ కార్గో షిప్‌ను స్వాధీనం చేసుకోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఇరాన్ శాంతి చర్చల్లో పాల్గొనేది లేదని తేల్చి చెప్పింది. 22వ తేదీతో అమెరికా-ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం ముగియనుంది. కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగిసే లోపు అమెరికా-ఇరాన్ మధ్య

మిగతా 2లో..



# జపాన్‌లో భారీ భూకంపం

- రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదు
- సునామి హెచ్చరిక జారీ

**టోక్యో, ఏప్రిల్ 20:** జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైంది. దీంతో సునావి హెచ్చరిక జారీ చేశారు. భూ ప్రకంపనల తీవ్రత కారణంగా వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న టోక్యో వరకు పెద్ద

మిగతా 2లో..


# లక్షన్నర కోట్లు ఖర్చు
# లక్ష ఎకరాలకు నీళ్లివ్వలే

- కాళేశ్వరం పేరుతో కేసీఆర్ భారీ అవినీతి
- అద్భుతమైన కట్టడం అంటూ ప్రచారాలు
- లోపాలు ఉన్నాయని 2020లోనే అధికారుల వెల్లడి
- కాళేశ్వరాన్ని చూపి 2018 ఎన్నికల్లో లబ్ది
- సిబిఐ విచారణ కోరినా పట్టించుకోని కేంద్రం
- నిపుణులతో కలసి పరిశీలించిన సీఎం రేవంత్
- పడావు పెడితే మరింత నష్టం
- రిపేర్ చేయించి నీటిని అందుబాటులోకి తెస్తాం
- సిఎం రేవంత్ రెడ్డి



**భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి:** కాళేశ్వరం ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడ్డారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రపంచంలోనే అద్భుతమని మాజీ సీఎం కేసీఆర్ ప్రచారం చేసుకున్నారని పేర్కొన్నారు. సోమవారం మేడిగడ్డ బ్యారేజీను పరిశీలించి ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఎన్డీఎస్ఏ నిపుణులు, ఇరిగేషన్ అధికారులతో సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. మేడిగడ్డ బ్యారేజీలో లోపాలు ఉన్నాయని 2020లోనే ఇంజినీర్లు చెప్పారని, వారి లేఖలను అప్పటి సీఎం, ఎల్అండ్ టీ అధికారులు పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలిపోయిందని గుర్తు చేశారు. అన్నీ దాచిపెట్టి ఎన్నికల్లో లబ్ది పొందాలని ప్రయత్నించారని.. కానీ, మరొకటి తలచి బ్యారేజీ పూర్తిగా కుంగిపోవడంతో ప్రపంచానికి తెలిసిందన్నారు. మేడిగడ్డ సందర్శనకు మంత్రులతో కలిసి వెళ్లిన సీఎం.. బ్యారేజీ మరమ్మతుల కార్యాచరణపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఎల్ అండ్ టీ అతిథిగృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2018 ఎన్నికల్లో కాళేశ్వరాన్ని చూపించి లబ్ది పొందారు. మేడిగడ్డ విషయంలో కేంద్రం సీబీఐ విచారణను ఇప్పటికీ ప్రారంభించలేదు. సీబీఐ విచారణ వెంటనే ప్రారంభించాలని ఇటీవలే మరో లేఖ రాశాం. రూ.1.50 లక్షల కోట్లలో రూ.లక్ష కోట్లు ఇప్పటికే కాంట్రాక్టర్లకు చెల్లించారు. రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేసే ప్రాజెక్టుతో లక్ష ఎకరాలకు కూడా నీళ్లివ్వలేదు. రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తున్న ప్రాజెక్టును చూస్తూ వదిలేయలేం. సాంకేతిక నిపుణులతో పాటు మేం

మిగతా 2లో..




# అమెరికా చరిత్రలో
# అతిపెద్ద రిఫండ్

- సుప్రీంకోర్టు తీర్పుతో సుంకాల తిరిగి చెల్లింపు

**వాషింగ్టన్, ఏప్రిల్ 20:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలు చెల్లుబాటు కావంటూ అక్కడి సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన నేపథ్యంలో సుంకాల తిరిగి చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైంది. అమెరికా కస్టమ్స్ బోర్డర్ ప్రొటెక్షన్ ఇందుకోసం ఆన్‌లైన్ సిస్టమ్‌ను తీసుకొచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8 గంటల నుంచి దిగుమతిదారులు, వారి బ్రోకర్లు క్లెయిమ్‌లను సబ్మిట్ చేయొచ్చు. అమెరికా చరిత్రలో ఇది అతిపెద్ద రిఫండ్ ప్రక్రియగా నిలవనుంది. గతేడాది ట్రంప్ వివిధ దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. అయితే, 1977 నాటి అత్యవసర అధికారాల చట్టం కింద ట్రంప్ ఈ సుంకాలను విధించడం రాజ్యాంగ విరుద్ధమని ఈ ఏడాది ఫిబ్రవరి 20న సుప్రీంకోర్టు 6-3 మెజారిటీతో తీర్పునిచ్చింది. పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కు మాత్రమే ఉంటుందని స్పష్టంచేసింది. సుంకాలు చెల్లుబాటు కాకపోవడంతో ఆ మొత్తం రిఫండ్ చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ సుంకాలను చెల్లించిన వ్యాపార సంస్థలు, దిగుమతిదారులు ఈ రిఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల అనంతరం 3.30 లక్షల మంది దిగుమతిదారులు దాదాపు 166 బిలియన్ డాలర్లను సుంకాల రూపంలో చెల్లించారు. ఇందులో 56,497 మంది దిగుమతిదారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారికి వడ్డీతో కలిపి

మిగతా 2లో..

# నమ్మినోళ్ళ నట్టేటా!

- ప్రజల ఆశలు ఆవిరి
- హరీష్ రావు విమర్శలపై మండిపడ్డ మంత్రి తుమ్మల



**ఖమ్మం, అక్షిత బ్యూరో :** గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని బిఆరఎస్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీల విలువలను కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు. ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆరఎస్‌లో కాళేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారంలో ఉందని, ఏం

మిగతా 2లో..

# ఇక పది రోజులే!
# అజారు మంత్రి పదవి !!

- ఎమ్మెల్సీగా గవర్నర్ ఆమోదించాలి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:** గతేడాది అక్టోబర్ 31న అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నిబంధనల ప్రకారం చట్టసభల్లో సభ్యుడు కాకుండా మంత్రి పదవి చేపడితే కచ్చితంగా ఆరు నెలల్లో ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. అజారుద్దీన్‌కు ఈ నెల 30తో ఆ గడువు ముగుస్తుంది. ఈలోగా ఆయన ఎమ్మెల్సీ కాకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయక తప్పదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ముందు హడావిడిగా ఆయనను కేబినేట్‌లోకి తీసుకున్నారు. ప్రస్తుతం గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై గత బీఆరఎస్ నుంచి వివాదాలు కొనసాగుతున్నాయి . కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కోదండరాం, అమీర్ అలీఖాన్ పేర్లను మంత్రివర్గం సిఫార్సు చేసింది. దీన్ని బీఆరఎస్ నేతలు న్యాయస్థానంలో సవాల్ చేశారు. ఇద్దరి ఎమ్మెల్సీ పదవులను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఆ తర్వాత మంత్రివర్గం అమీర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్ పేరును చేర్చి..

మిగతా 2లో..

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY




## రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. కాళేశ్వరం చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. భక్తుల సౌకర్యార్థం కాళేశ్వరం క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వం సూచనప్రాయంగా వెల్లడించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ దర్శనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ వద్దకు చేరుకున్నారు. గత కొంతకాలంగా వివాదాస్పదంగా మారిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు, ప్రస్తుత స్థితిగతులు, పునరుద్ధరణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బ్యారేజ్ మరమ్మత్తులు ఎంతవరకు వచ్చాయి, వర్షాకాలం లోపు చేపట్టాల్సిన రక్షణ చర్యల గురించి ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో, స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డను సందర్శించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రాజెక్టు భద్రత, భవిష్యత్తు కార్యాచరణపై ఈ పర్యటన ద్వారా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. సీఎం పర్యటన దృష్ట్యా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు , ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

## శాంతి చర్చల్లో ప్రతిష్టంభన

(మొదటి పేజీ తరువాయి)

ఇస్లామాబాద్ వేదికగా శాంతి నెలకొంటుందని చాలా దేశాలు భావించాయి. అయితే ప్రపంచ దేశాల ఆశలు ఫలించలేదు. అమెరికా వైఖరి కారణంగానే శాంతి చర్చలకు వెళ్లడం లేదని టెహ్రాన్ పేర్కొంది. ఇరాన్ జెండాతో ఉన్న వాణిజ్య నౌక తౌస్కాను అమెరికా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. నౌకపై తొలుత కాల్పులు జరిపి ఆపై అదుపులోకి తీసుకున్నాయి . అమెరికా తమ నౌకను స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది . ఈ చర్యను ఇరాన్‌పై దాడిగా భావిస్తూ త్వరలోనే ప్రతీకారం తీసుకుంటామని హెచ్చరించింది. అమెరికా చర్యలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని, ఇస్లామాబాద్‌లో మలి విడత చర్చలకు రావడం లేదని ఇరాన్ తెలిపింది. అలాగే ఇరాన్ నౌకాశ్రయాలపై అమెరికా దిగ్బంధనం కొనసాగించడం, శాంతి చర్చల నేపథ్యంలో అగ్రరాజ్యం పెట్టిన డిమాండ్లు కూడా ఇరాన్‌కు రుచించడం లేదు. ఈ నేపథ్యంలో రెండో దఫా శాంతి చర్చలు ప్రారంభం కాకుండానే విఫలమైనట్టు కనిపిస్తోంది.

## జపాన్‌లో భారీ భూకంపం

(మొదటి పేజీ తరువాయి)

భవనాలు కంపించాయి. మూడు మీటర్ల అంటే సుమారు 10 అడుగుల ఎత్తు వరకు అలలు ఎగసిపడే అవకాశం ఉందని జపాన్ వాతావరణ సంస్థ సునామి హెచ్చరిక జారీ చేసింది. తొలి సునామీ అలలు వెంటనే ఉత్తర తీరాన్ని చేరుకోవచ్చని వాతావరణ సంస్థ తెలిపింది. సునామి అలలు పదేపదే తాకే అవకాశం ఉందని.. హెచ్చరికను ఉపసంహరించుకునే వరకు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. సంక్షోభ నిర్వహణ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## నమ్మినోళ్ల నట్టేటా!

(మొదటి పేజీ తరువాయి)

చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేధనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆరఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'వి అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. కుటుంబం, తాబేదారులు రాష్టాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆరఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆరఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కవిషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆరఎస్ పూర్తి చేయలేకపోయిందని.. వారి నిర్వాకంతో జూలూరుపాడు టన్నెల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు. ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్‌గా తన పోర్ట్‌ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు. ' దోపిడీ, అవినీతిని గుర్తించి ప్రజలు చరమగీతం పాడారు. బతికి ఉండగా అధికారంలోకి రారు' అని స్పష్టం చేశారు. 'హరీశ్‌కు అక్కడ టీఆరఎస్‌లో స్థానం లేదు. మొన్న వరంగల్ మీటింగ్ లో కూడా నిన్ను పక్కన పెట్టారు. కనీసం నీ ఫోటో కూడా వరంగల్‌లో లేదు. కాలేశ్వరరావు పేరు పెట్టుకున్న నీకు కాళేశ్వరం ప్రారంభోత్సవానికి కనీసం పిలుపు లేదు. అక్కడ నీకు చోటు లేదు. రెండేళ్ల క్రితం మంత్రివర్గంలో నీ పేరు లేదని గుర్తు చేశారు. రుణ మాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర సృష్టించారని మంత్రి తుమ్మల వెల్లడించారు. 21 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. రుణ మాఫీపై విమర్శలు చేసే హక్కు హరీశ్‌కు లేదన్నారు. భారతదేశంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. కబ్జాలు, కమిషన్లు గురించి బీఆరఎస్‌కు తెలిసినంత ఏ పార్టీకి తెలియదన్నారు. సిద్ధిపేటలో ఆరు నెలల్లో అత్యాధునిక టెక్నాలజీతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని చెప్పారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని తెలిపారు. అవినీతి పరుల విమర్శలు, శాపనార్థాలు పట్టించుకోమని స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనలో అసాధ్యాన్ని సుసాధ్యం చేశామని, రాష్ట్రంలో అన్ని వర్గాలు, అన్ని జాతులకు న్యాయం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## అమెరికా చరిత్రలో అతిపెద్ద రిఫండ్

(మొదటి పేజీ తరువాయి)

సుమారు 127 బిలియన్ డాలర్లు ప్రస్తుతం వాపసు ఇవ్వడానికి ట్రంప్ సర్కారు సిద్ధమవుతోంది. కెయిమ్ ఆమోదం పొందిన తర్వాత సుమారు 60 నుంచి 90 రోజుల్లో డబ్బు తిరిగి రానుంది. సాంకేతిక సమస్యల వల్ల కొంత ఆలస్యం జరగొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల చెల్లించిన సుంకాలను ముందుగా వాపస్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే తొలుత చెల్లించిన వారికి ఆలస్యం కానుంది. దిగుమతిదారులు తాము పొందిన రిఫండ్‌ను వినియోగదారులకు పంచాల్సిన అవసరం లేదు. అయితే, ఫెడఎక్స్ వంటి కొన్ని సంస్థలు మాత్రం తమ కస్టమర్లకు ఈ ప్రయోజనాన్ని బదిలీ చేస్తామని వెల్లడించడం గమనార్హం.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు

## జిల్లాలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు - మొదటి విడత దరఖాస్తులకు ఈనెల 23 చివరి తేదీ

నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:

నాగర్ కర్నూలు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ & జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్..

జిల్లాలో నిబద్ధతతో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని నాగర్ కర్నూల్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్‌డ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు.

నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పి విజయ్ కుమార్, యం చంద్రశేఖర్ రావు, సాయిలు సాగర్, కే.ప్రదీప్ కుమార్, దస్తగిరి, ముబీన్ అహ్మద్, సురేష్ కుమార్, పి.వెంకటస్వామి, ఎం.శ్రీనివాసులు, నేతాజీ గౌడ్, సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, అర్హత గల ప్రతి విలేకరికి కార్డు అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారి, కమిటీ సభ్యులపై ఉందన్నారు. అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవోలోని మార్గదర్శకాలను కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. అక్రిడిటేష కార్డు కొరకు నమోదు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని, త్వరలోనే జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ పూర్తిస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.





కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు సంబంధించిన అక్రిడేషన్ జారి ప్రక్రియను రంగారెడ్డి జిల్లా నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు మార్చేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్‌కు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గతంలో నాగర్ కర్నూలు జిల్లాకు గుర్తింపుగా ఉన్న నల్లమల్ల అటవీ ప్రాంతంలోని బ్రహ్మ గిరి, మున్నూరులను ప్రత్యేకంగా గుర్తించి, మీడియా అక్రిడేషన్ కార్డులపై ప్రత్యేక అక్రిడేషన్ కార్డుల మంజూరు చేసేలా, కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.

ఈనెల 25వ తేదీన జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల మంజూరుకై మొదటి కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

జిల్లాలోని జర్నలిస్టులంతా ఈ నెల 23వ తేదీలోగా మీడియా అక్రిడేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని, ఈనెల 23వ తేదీ లోగా దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు మొదటి విడతలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిన విధంగా ఈనెల 30వలోగా మీడియా అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి జె కిరణ్ కుమార్, నూతనంగా ఎంపికైన జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీ సభ్యులు పి విజయ్ కుమార్, యం చంద్రశేఖర్ రావు, సాయిలు సాగర్, కే ప్రదీప్ కుమార్, దస్తగిరి, ముబీన్ అహ్మద్, సురేష్ కుమార్, పి వెంకటస్వామి, ఎం శ్రీనివాసులు, నేతాజీ గౌడ్ పాల్గొన్నారు.

## ఇక పది రోజులే! అజారు మంత్రి పదవి !!

(మొదటి పేజీ తరువాయి)

మళ్లీ కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫార్సు చేసింది కానీ, విషయం న్యాయస్థానంలో ఉండటంతో వారు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయలేదు. తెలంగాణలో ఎమ్మెల్సీల ఎంపికకు తమ ఉత్తర్వులు అడ్డుకావని ఇటీవల సుప్రీంకోర్టు చెప్పిన నేపథ్యంలో.. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఎమ్మెల్సీ ఫైల్ క్లియరెన్స్ కోసం సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌ను కలిసినట్టు సమాచారం.

వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించాలని కోరారు. ఈ వారం, పదిరోజుల్లో గవర్నర్ ఆమోదిస్తే అజారుద్దీన్ మంత్రిగా ఉంటారు. లేదంటే మళ్లీ మాజీ కాక తప్పదు. గవర్నర్ కోర్టులో ఇప్పుడు బాల్ ఉంది. ఇద్దరు ఎమ్మెల్సీల్లో కోదండరాం పేరును ఆమోదించేందుకు గవర్నర్ సానుకూలత వ్యక్తం చేసినట్టు తెలిసింది. అజారుద్దీన్ విషయంలో సందిగ్ధంలో ఉన్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై ఏసీబీ కేసు నమోదైందని, మూడు ఎఫఐఆర్‌లు ఉన్నాయని గవర్నర్ కార్యాలయం గుర్తించినట్టు తెలిసింది. రూ.3.8కోట్ల ఆర్థిక అవకతవకల విద ఈడీ విచారణ ఎదుర్కొని, ఇదే కేసులో ఆయనపై చార్జ్‌షీట్ ఉన్నదని గుర్తించినట్టు తెలిసింది.

ఈ నేపథ్యంలో ఫైల్‌ను న్యాయసవిక్షకు పంపినట్టు తెలిసింది. న్యాయనిపుణుల సలహా మేరకు తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం. రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్‌ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేసేందుకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా అభ్యంతరం వ్యక్తం చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఆర్థిక అవకతవకల కేసులో ఈడీ విచారణ ఎదుర్కొన్న నేపథ్యంలో ఆయన్ను నేరుగా ఎమ్మెల్సీగా ఆమోదించేందుకు అంగీకరించలేదని తెలిసింది. న్యాయనిపుణుల సలహా తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసు కుంటామని గవర్నర్ తేల్చిచెప్పినట్టు తెలిసింది.

అజారుద్దీన్‌కు మరో 10 రోజులే డెడ్‌లైన్ ఉన్నది. ఆయన మంత్రిగా కొనసాగాలంటే ఈలోగా ఎమ్మెల్సీ కావాల్సిన అనివార్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం గవర్నర్‌తో భేటీ అయ్యారు. గవర్నర్ కోటాలో ముద్దసాని కోదండరాంరెడ్డి, మహ్మద్ అజారుద్దీన్ పేర్లను సిఫార్సు చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే గవర్నర్‌కు పంపింది. ఈ ఇద్దరు పేర్లను ఆమోదించాల్సిందిగా రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను అభ్యర్థిం చారు. గవర్నర్ తీసుకునే నిర్ణయంతో ఈ ఇద్దరి భవితవ్యం ఆధారపడి ఉంది..

## లక్షన్నర కోట్లు ఖర్చు లక్ష ఎకరాలకు నీళ్లివ్వలే

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలనకు వచ్చిన రోజే కేసీఆర్ మీటింగ్ పెట్టుకున్నారు. నిజాలు తెలియకూడదనే ఇవాళ కేసీఆర్ సమావేశం ఏర్పాటు చేశారని రేవంత్‌రెడ్డి అన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లోపాలపై ఎలా ముందుకెళ్లాలో ఓ స్పష్టత వచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సమస్యను అర్థం చేసుకోవడమే సగం పరిష్కారమని చెప్పుకొచ్చారు. సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్నాకే అధికారులు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. సేకరించిన శాంపిల్స్ రిజల్ట్‌కు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు. ఎన్డీఎసఏ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి పనిలో ఎన్డీఎస్ఏ అప్రూవల్ తీసుకుని పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావును.. కాళేశ్వర్ రావు అని అప్పటి గవర్నర్ నరసింహన్‌తో చెప్పించారని ప్రస్తావించారు. కేసీఆర్ అవినీతిని గుర్తించి మొదట బయటకు తీసిందని తెలిపారు. 2023 ఎన్నికల ముందు కాళేశ్వరం కూలిపోయిందని చెప్పుకొచ్చారు. అన్ని విషయాల్లో కాళేశ్వరం విఫలమైందని ఎన్డీఎసఏ రిపోర్ట్ ఇచ్చిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై శాసనసభలో చర్చించి సీబీఐ విచారణకు ఆదేశించామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తొమ్మిది నెలలైనా కేంద్ర ప్రభుత్వం సీబీఐ విచారణ ఎందుకు జరిపించడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై తమ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించాలని కేంద్రానికి తీర్మానం పంపిందని అన్నారు. కేసీఆర్, హరీశ్‌రావును జైల్లో వేయాలని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని కిషన్‌రెడ్డి ఆనాడు అనలేదా అని ప్రశ్నించారు. కానీ కేంద్ర ప్రభుత్వం దీనిపై నిర్లక్ష్యం వహించిందని ధ్వజమెత్తారు. అంతకుముందు సీబీఐ విచారణకు ఆదేశించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ ఇప్పటి వరకూ చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని నిలదీశారు. కాళేశ్వరం విచారణపై సీబీఐ ఎందుకు మౌనంగా ఉంది..? అని నిలదీశారు. తాము పదే పదే లేఖలు రాసినా ఎందుకు స్పందిచడం లేదు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరంపై లక్షకోట్లు ఖర్చుచేసి లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. దీనిని తాము వదిలేయలేక, దీనిపై ఖర్చు చేయలేక సాంకేతిక నిపుణులతో ఇక్కడికి వచ్చామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్ చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నెల రోజుల ముందే అధికారులతో, సాంకేతిక నిపుణులతో ఇవాళ సమావేశం పెట్టుకున్నామని తెలిపారు. నిజాలు బయట పడతాయని తెలిసి ఇవాళ కావాలని వాళ్లు ఓ మీటింగ్ పెట్టుకున్నారని.. అయినా మేం అనుమతులు ఇచ్చామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు తెలివి ఉందని.. మాట్లాడుతున్నారో, తెలివి లేక మాట్లాడుతున్నారో తెలియదని ఎద్దేవా చేశారు. శ్రీపాద ఎల్లంపల్లి ఈ ప్రాజెక్టుకు ప్రాణవాయువు అని ఉద్ఘాటించారు. హరీశ్‌రావు నిక్కర్‌తో తిరక్కముందే ఎల్లంపల్లి ప్రాజెక్టు ఉందని విమర్శించారు. ఎల్లంపల్లి నీటితోనే రాష్ట్రంలో అత్యధిక పంటలు పండించారని ప్రస్తావించారు. కాళేశ్వరంలో దోషులను వదిలేది లేదని హెచ్చరించారు.. దోషులను శిక్షించేందుకు అవసరమైన కార్యాచరణతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును కూడా ఊరికే వదలబోమని.. రిపేర్లు చేసి నీరు అందిస్తామని పేర్కొన్నారు. అయితే కేసీఆర్ హయాంలో చేసిన బండారం బయటపడుతుందని వాళ్లు ఈరోజు మీటింగ్ పెట్టుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. సీబీఐ విచారణ జరుపుతారని బీజేపీ వాళ్ల కాళ్లు మొక్కించేందుకే హరీశ్‌రావు, వినోద్ రావు ఢిల్లీకి పోయారని విమర్శించారు. కాళేశ్వరంపై విచారణకు ఆదేశిస్తారని తెలిసి బీజేపీ నేతల కాళ్లు పట్టుకునేందుకు హరీశ్‌రావు ఢిల్లీకి పరుగెత్తారని విమర్శించారు. విడియా బయటపెట్టినా వాళ్లు ఈ విషయంపై ఎలాంటి ప్రకటన ఎందుకు చేయలేదని నిలదీశారు. బీజేపీని అడ్డుపెట్టుకుని అవినీతి కేసుల నుంచి బయట పడతామంటే రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అవసరమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తామన్నారు. హరీశ్‌రావు ఢిల్లీ రహస్య పర్యటనను మీడియా బయట పెట్టిందని తెలిపారు. హరీశ్‌రావు రహస్య పర్యటన వెనక మతలబు ఏంటో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఎవరెవరిని కలిశారో హరీశ్‌రావు బయట పెట్టాలని సవాల్ విసిరారు. జడ్జిమెంట్ ప్రకటించకముందు వాదించడానికి వీలుండదని అన్నారు. మరి న్యాయవాదులను కలవడానికి వెళ్లాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. గోదావరి జలాలతో ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం



చేయాలని 1975 లో జలగం వెంగళరావు ఆనాటి మహారాష్ట్ర సీఎంతో ఒప్పందం చేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ తర్వాత వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో 2009లో రూ.38, 063 కోట్లతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును మొదలు పెట్టారని పేర్కొన్నారు. ప్రాణహిత చేవెళ్లకు రూ.11,700 కోట్లు ఖర్చు చేశారని ప్రస్తావించారు. ప్రాణహిత చేవెళ్లతో ఆర్థిక, రాజకీయ ప్రయోజనం లేదని కేసీఆర్ రిడిజైనింగ్ పేరుతో పేరు, ఊరు అంచనాలు మార్చారని ఆగ్రహించారు. అంచనాలను రూ.లక్షా 50 వేల కోట్లకు ఎందుకు పెంచారని ప్రశ్నించారు. 2016లో మొదలుపెట్టిన మేడిగడ్డను 2019లో పూర్తిచేశామని ప్రారంభించారని తెలిపారు. ఇది అద్భుతమని భ్రమలు కల్పించి 2018 ఎన్నికల్లో రాజకీయ లబ్ది పొందారని మండిపడ్డారు. 2023 లో మేడిగడ్డ కుప్పకూలిందని అన్నారు. అన్నిటిని దాచిపెట్టి 2023 ఎన్నికల్లో ప్రయోజనం పొందాలనుకున్నారని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులో సమస్యలు రాగానే 2023, నవంబర్ 1వ తేదీన ఎన్డీఎసఏ ప్రాథమిక రిపోర్ట్ కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఇచ్చిందని ప్రస్తావించారు. ఆ నివేదికను కేసీఆర్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ దోపిడీపై పీసీ ఘోష్ కమిటీ సంపూర్ణ నివేదిక ఇచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ భేటీకి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎన్డీఎసఏ చైర్మన్ అనిల్ జైన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సవిక్షలో అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## మల్లొచ్చేది మనమే

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ మొత్తం తిరిగి ఉద్యమించానని ఉద్ఘాటించారు. మాజీ సీఎం రోశయ్య 14ఈ జీవో తెస్తే ఉద్యోగ గర్జన చేపట్టామని ప్రస్తావించారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అంటూ దీక్ష చేపట్టానని తెలిపారు. తన దీక్షతో పార్లమెంట్ అల్లకల్లోలమైందని అన్నారు. మాజీ కేంద్రమంత్రి చిదంబరం వచ్చి తెలంగాణ ఇస్తామని ప్రకటన చేశారని తెలిపారు. ఆంధ్రోళ్ల ఒత్తిడితో మళ్లీ అడ్డంపడితే పోరాడామని చెప్పుకొచ్చారు. తెలంగాణ వచ్చాక అందరినీ కలుపుకుని




ప్రణాళికతో ముందుకెళ్లామని అన్నారు. కాకతీయ రాజుల పేరుతో చెరువులు బాగుచేసుకున్నామని తెలిపారు. పదేళ్లలో ఎన్ని చేశామో చూశారని ప్రస్తావించారు. మిషన్ భగీరథ పూర్తికాకపోతే ఓట్లు వేయొద్దని అసెంబ్లీలోనే చెప్పానని అన్నారు. ఐదేళ్లలోనే మిషన్ భగీరథ పూర్తిచేసి మంచినీళ్లు ఇచ్చామని వ్యాఖ్యానించారు. ఇప్పుడు మిషన్ భగీరథకు ఏం రోగం పుట్టింది? అని ప్రశ్నించారు. ఇప్పుడు మిషన్ భగీరథ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ చావాలి అంటూ ఇప్పుడు మాట్లాడుతున్నారని అన్నారు. తనను విమర్శించే వారు వెయ్యి జన్మలెత్తినా తాను చావనని తెలిపారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగుతాయా అని ఎద్దేవా చేశారు. చావాలంటూ శాపాలు పెడితే తాను చస్తానా? అని ప్రశ్నించారు. చివరి శ్వాస ఉన్నంతవరకు పనిచేస్తానని స్పష్టం చేశారు. ఇప్పుడు తెలంగాణలో కరెంట్ వస్తోందా? అని ప్రశ్నించారు. పంటపొలాలు ఎండిపోయి ప్రజలు ఏడుస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు వేసేటప్పుడు ఉల్టాపల్టా కావొద్దని అప్పుడే చెప్పానని ప్రస్తావించారు. వీళ్ల రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటారని చెప్పానని అన్నారు. ఒక్కసారే వెయ్యాల్సిన రైతుబంధును ఒక్కో ఎకరానికి ఒకసారి ఇస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో మేం ఒకేసారి రైతుబంధు వేసేవాళ్లమని చెప్పుకొచ్చారు. వీళ్లు నోటికొచ్చిన మాటలు.. ఇష్టమొచ్చిన కథలు చెప్పారని అన్నారు. వీళ్ల మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని.. ఇప్పుడు గోస పడుతున్నారని చెప్పారు. 1.7 శాతం ఓట్ల తేడాతోనే మనం ఓడిపోయామని ప్రస్తావించారు. మనవాళ్లు అటూ ఇటూ దూకినా తాను ఎక్కడా మాట్లాడలేదని అన్నారు.

తాము రూ.73 వేల కోట్ల రైతుబంధు ఇచ్చామని పేర్కొన్నారు. తమ హయాంలో ఎకరం రూ.2 కోట్ల నుంచి 3 కోట్లు ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు అమ్మేవాళ్లు ఉన్నారు కానీ.. కొనేవాళ్లే లేరని చెప్పారు. యూరియా బస్తాలు కూడా ఇవ్వడం చేతకావడం లేదని మండిపడ్డారు. యాప్‌ల పేరుతో కాళ్లకు వాపులు తప్ప ఏవి లేదని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభ పెడితేనే.. రెండోవిడత రైతుబంధు ఇస్తున్నారని తెలిపారు. మళ్లీ తాను సభ పెడితేనే మూడోవిడత రైతుబంధు ఇస్తారా..? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హైడ్రాను తీసుకొచ్చారని.. నిజామాబాద్‌లోనూ తెస్తామని అంటున్నారని ప్రస్తావించారు. పేదల ఇళ్లను కూల్చివేయడమేనా? ఈ ప్రభుత్వ పని నిలదీశారు. బీఆరఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తిపారేస్తామని అన్నారు.




హైడ్రా ఎత్తివేతపైనే తన తొలి సంతకం ఉంటుందని స్పష్టం చేశారు. మూసీ కోసం వేల ఇళ్లు కూల్చేస్తారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది రియల్ ఎస్టేట్ వ్యాపారమేనని ఆరోపించారు. మూసీ సుందరీకరణ వద్దంటలేం.. కానీ.. పేదల ఇళ్లు కూల్చివేత దేనికి? అని నిలదీశారు. రైతులకు నష్టమనే విటర్లు పెట్టేందుకు తాము ఒప్పుకోలేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి మోకరిల్లి విటర్లు పెడుతున్నారని.. విటర్ల ఏర్పాటుపై యుద్ధం చేస్తామని కేసీఆర్ హెచ్చరించారు. బిఆరఎస్ నాయకులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

**- కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే స్థానిక సంస్థలు, ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 238 దరఖాస్తులు రాగా.. అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 59 వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## సంగారెడ్డిలో క్యాత్ ల్యాబ్ ప్రారంభం

**మెడికల్ హబ్‌గా జిల్లాను తీర్చిదిద్దుతాం: మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సన్‌రైజ్ హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాత్ ల్యాబ్ (గుండె సంబంధిత చికిత్స విభాగం)ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి, అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా భవిష్యత్తులో ప్రముఖ మెడికల్ హబ్‌గా



అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, ఆసుపత్రి యాజమాన్యం ప్రతినిధి స్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు పెద్దపట్ల వినయ్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- బయట నుండి ధాన్యం రాకుండా పటిష్ట భద్రత
- రూ.5 ల అన్నపూర్ణ భోజనం ప్రారంభం
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ లలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు..సోమవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లాలో సూర్యాపేట,కోదాడ,తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ లలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటా రూ. 2,400 మద్దతు ధర కల్పిస్తుందని,మార్కెట్ లలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో పంటను అమ్మి మద్దతు ధర పొందాలన్నారు. అలాగే ఇతర రాష్ట్రాల నుండి జిల్లాకు ధాన్యం రాకుండా బార్డర్ చెక్ పోస్ట్ లను





ఏర్పాటు చేసి పటిష్ట భద్రత ఏర్పాటు చేశామన్నారు.పోలీస్, సివిల్ సప్లయ్,రెవెన్యూ శాఖలు సంయుక్తంగా పని చేస్తూ బయట నుండి ధాన్యం రాకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టామన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి అందిస్తున్న బోనస్ తెలంగాణ రైతులు పొందేలా బయట నుండి ధాన్యం రాకుండా ఆదేశాలు జారీ చేశామని,ధాన్యం వస్తున్నట్లు సమాచారం అందిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లాలో 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని,దాదాపు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా,మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలలో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో రైతుల కోసం రూ. 5 లకు భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.హరే రామ,హరే కృష్ణ ఫౌండేషన్ సౌజన్యంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూ. 5 ల అన్నపూర్ణ భోజనాన్ని కలెక్టర్ ప్రారంభించి రైతులకు స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దూరం నుండి పంటను అమ్ముకునేందుకు వస్తున్న రైతులకు మంచి క్వాలిటీ భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అన్నం,కూర,పప్పు, పచ్చడితో రైతులకు నాణ్యత భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని, సీజన్ సమయంలో భోజనంతో పాటు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టిఫిన్ ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ బాలకృష్ణ,డిఏఓ శ్రీధర్ రెడ్డి,డిఎంఓ నాగేశ్వర శర్మ, డిసిఓ ప్రవీణ్,ఏఎంసి డైరెక్టర్స్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.


# బసవేశ్వరుని సందేశం ఆచరణీయం

**సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలి**

**మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకల్లో కలెక్టర్**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సవేశ్వరుడి ఆశయాలను అనుసరించి సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరై బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి,ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో సమాజంలో ఉన్న కుల వ్యవస్థ,అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం, న్యాయం,ధర్మం వంటి విలువలను ప్రచారం చేసిన మహనీయుడు అని కొనియాడారు.నేటి సమాజంలో చదువు గొప్ప



తనాన్ని గుర్తించి ప్రజల్లోకి చదువు తీసుకెళ్లాలన్న ఆలోచనతో పాటల, రచనల ద్వారా చైతన్యం కలిగించారన్నారు. ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని తెలిపారు.లింగ, బలిజ కమ్యూనిటీ కోసం అవసరమైన భూమిని కేటాయించేం దుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ మనుషులంతా ఒక్కటేనని, కులాలు,ఉప కులాలు లేవన్న మహాత్మా బసవేశ్వరుని సందేశం ఆచరణీయమని అన్నారు.ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.ఈ



సందర్భంగా అధికారులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అధ్యక్షులు,కార్యదర్శులు తదితరులు ఆయన చిత్ర పటానికి నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు సర్వోత్తమ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి నరసింహ, తహసీల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, టీఎన్జీవోస్ జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి,మున్సిపల్ కౌన్సిలర్లు,వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షుడు వల్లెం శేఖర్,వీరశైవ లింగాయత్ లింగ బలిజ కులస్తులు,బిసి వెల్ఫేర్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల అక్షిత బ్యూరో :**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం నార్వాయిపేట గ్రామానికి చెందిన కైరత్ పాషా తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమిని కొందరు అక్రమంగా మార్చి పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన సాయిని శ్రీనివాస్ తనకు హాజీపూర్ మండలం దొనబండ గ్రామ శివారులో గల భూమి వివరాలను భూ భారతి పోర్టల్ లో నవీకరించి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం బోయపల్లి గ్రామానికి చెందిన ఎలిగేటి సాయికుమార్ తమ తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమిని తమకు ఎలాంటి సమాచారం లేకుండా కొందరు విక్రయించారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం సాలిగాం గ్రామానికి చెందిన తాళ్లపల్లి నరేష్ తాను రిజిస్టర్ డాక్యుమెంట్ ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట ఆన్లైన్‌లో నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండల కేంద్రానికి చెందిన గుండా





రవీందర్ తల్లితండ్రుల పోషణ చట్టం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగి అయినా తన కుమారుని నుండి ప్రతినెల నగదు ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కొత్త మాధవి, కొత్త కిరణ్ మానసిక దివ్యాంగులు అయిన తమకు పెన్షన్ ఇప్పించాలని వేరువేరుగా కోరుతూ అర్జీలు సమర్పించారు. మంచిర్యాల పట్టణం తిలక్ నగర్ కు చెందిన లింగన్నపేట సత్యనారాయణ తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్సెట్టిపేట మండలం పోతపల్లి గ్రామానికి చెందిన ఆవునూరి రాయలింగు తనకు గల భూమి ప్రభుత్వ రికార్డులలో తప్పిపోయినదని, నమోదు చేసి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్య రంగంలో డాక్టర్ మలయశ్రీ పాత్ర మరువలేనిది

**సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**

సాహిత్య రంగంలో అనేక స్వీయ అనుభవం, కవితా, రచనలపై ఆయనకున్న పట్టుదల ఎంతో శ్లాఘనీయమైనదని, సాహిత్య రంగంలో డాక్టర్ మలయశ్రీ పాత్ర మరువలేనిదని సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కొనియాడారు. ప్రముఖ కవి, రచయిత డాక్టర్ మలయశ్రీ ఇటీవల మృతి చెందడంతో సోమవారం కరీంనగర్ లోని ఆయన నివాసానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మలయశ్రీ చిత్రపటానికి చాడ వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ వామపక్ష,అభ్యుదయ వాదిగా, కవితా రచనల పట్ల ఆసక్తితో అందులో అనేక మెళకువలు నేర్చుకొని,మానవాలి ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను అవగాహన చేసుకొని, వాటిని అధ్యయనం చేసి ఎన్నో



రచనలు చేసి పుస్తకాల రూపంలో ప్రజలకు అందించిన రచయిత అని,కులాల,మతాల,మానవత్వానికి సంబంధించిన అంతర్లీన అంశాలపై ఎన్నో ,ఎన్నెన్నో కవితలు,సామెతలు వ్రాసారని, మానవతా వాదిగా దోపిడీ రహిత పరిపాలన కొనసాగాలని, అంతరాలు లేని సమాజం కావాలని కోరుకునే వారని,30 ఏళ్ల క్రితం తాను చిగురుమామిడి మండల పరిషత్ అధ్యక్షులుగా, సిపిఐ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో మలయశ్రీ రచించిన సామెతలు - హేతువాదం అనే పుస్తకాన్ని నాకు అంకితం చేయడం అత్యంత గొప్ప అవకాశంగా భావిస్తున్నా నన్నారు, డాక్టర్ మలయశ్రీ కవిగా, రచయితగా, హేతువాదిగా, వామపక్ష అభ్యుదయ వాదిగా నీతి,నిజాయితీగా ఎంతో ఉన్నతమైన విలువలతో కూడా జీవితాన్ని గడిపారని, సాహిత్య రంగంలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచేందుకు నావంతుగా కృషి చేస్తానని, ఎల్.ఎం.డి లో కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మేధో వికలాంగుల పాఠశాలలో మలయశ్రీ రచనలపై ఓ కార్యక్రమం నిర్వహిస్తామని,అలాంటి మహనీయుని జీవిత లక్ష్యాలను నెరవేర్చేందుకు నేటి తరం వారు ముందుకు రావాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. నివాళ్లర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య,గూడెం లక్ష్మీ, పైడిపల్లి రాజు,సిపిఐ హుస్నాబాద్ మండల కార్యదర్శి గడిపె మల్లేష్ ఉన్నారు.

# అర్హత పరీక్ష నిర్వహణ ఇలాగేనా..?

**అనుభవము, సమన్వయముతో చేపట్టవలసిన నియమకాలు**

**క్షేత్రస్థాయిలో అనుభవం లేని గ్రూప్స్ చదివే యువతకు అర్హత కల్పించడం సమంజసమా..?**

**వరంగల్, అక్షిత బ్యూరో:** మహిళా,అభివృద్ధి,శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బాలల సంక్షేమ సమితి, జేజేబి సభ్యుల ఎంపిక కోసం జరిగిన కంప్యూటర్ ఆధారిక స్క్రీనింగ్ పరీక్ష అను మానాలకు తావిస్తోంది.

నిబంధనల ప్రకారం మహిళలు, చిన్నపిల్లలు, బాల్య వివాహాల,నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ రూపుమాపేందుకు, మానవ అక్రమ రవాణా అరికట్టే క్రమంలో స్వచ్ఛంద సంస్థల్లో సేవలందిస్తున్న వారు ఈ రంగంలో కనీసం 10 సంవత్సరాలు సేవా కార్యక్రమాలలో భాగస్వాములుగా, బాధితుల కోసం నిరంతరాయంగా కృషి చేసిన వారు ఈ నియమకానికి అర్హులని నోటిఫికేషన్లో పేర్కొన్నారు. సంబంధిత అనుభవం చట్టాలపై అవగాహన కలిగేందుకు ఆ రంగంలో డిగ్రీ, ఆ పై చదువుల్లో సోషియాలజీ, సోషల్ వర్క్,క్షేత్రస్థాయిలో 10 ఏళ్ల అనుభవం ఉన్నవారు అర్హులని తెలిపారు.

19 ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక నల్సార్ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఈ పరీక్షలో నిబంధనలకు నీళ్లు వదిలినట్లు గత 30 ఏళ్లుగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహిస్తూ సంబంధిత విద్యలో డిగ్రీ,పీజీలు చేసి క్షేత్రస్థాయిలో సంపూర్ణ అనుభవంతో పనిచేస్తున్న ఎంపిక చేయాలి.

కానీ కనీసం రెండు, మూడు సంవత్సరాలు అనుభవం కూడా లేని సరైన విద్యార్హతలు లేని వారిని కొంత మందిని పక్కన పెట్టిన నిర్వహకులు కేవలం రెండు మూడు సంవత్సరాలుగా ఏ అనుభవం లేకుండా సర్టిఫికెట్లు సంపాదించి దరఖాస్తు చేసుకున్న వారికి సైతం క్షేత్రస్థాయి అనుభవం లేకుండా, పరీక్షలు రాయడం పట్ల అనుభవం ఉన్న సీనియర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా విద్యనభ్యసిస్తున్న వారు క్షేత్రస్థాయి అనుభవం లేని వారు స్క్రీనింగ్ టెస్ట్ లో పాల్గొంటే ఇప్పుడు చదువుకున్న వారికి గత 15 సంవత్సరాల క్రితం చదువుకున్న వారికి అనుభవం ఉన్నవారికి తేడా ఉంటుంది. ఇప్పుడొచ్చిన కొత్త చట్టాలు నియమ నిబంధనలు ఇప్పటి విద్యార్థులతో సరితూగే పరీక్ష రాయడం పట్ల ఎంత అనుభవం ఉన్న కంప్యూటర్ ఆధారిత పరీక్ష రాస్తున్న విద్యార్థులతో రాణించగలరా దీనిని నిర్వహకులు గమనించక పోవడం విచారకరం.

సరైన విద్యార్హత లేకుండా ఈ నియామకాలకు అప్లై చేసు కున్న ఇతర డిగ్రీలు కలిగిన అభ్యర్థులను పక్కన పెట్టినట్లు క్షేత్ర స్థాయి అనుభవం లేని కనీసం ఐదు - పది సంవత్సరాల లోపు డిగ్రీలు ఉన్నవారిని ప్రక్కన పెట్టి వయసుమల్లుతున్న అనుభవ జ్ఞులైన సీనియర్లను మాత్రమే ఎంపిక చేసేలా నిర్వాహకులు ఆలోచించాలని లేకపోతే ఎవరు పడితే వారికి అవకాశం ఇస్తే క్షేత్రస్థాయి అనుభవం లేక, అనుభవం ఉన్నవారికి అవకాశం రాక స్త్రీ, శిశువు అభివృద్ధి, లబ్ధిదారులు ఇబ్బందులకు గురయ్యే అవకాశాలు ఉంటాయని సామాజిక రంగంలో 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న సామాజిక సేవకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇవేమీ ఆలోచించకుండా అప్లై చేసుకున్న వారందరికీ హాల్ టికెట్లు మంజూరు చేయడం పరీక్షల్లో విద్యార్హత కలిగిన వారందరూ అనుభవము క్షేత్రస్థాయి, విద్యార్హత లేని వారికి చోటు కల్పించినట్లు ఎంపికలో ఇటువంటి పొరపాటు చేయకుండా అనుభవం ఉన్న వారిని మాత్రమే స్క్రీనింగ్ టెస్ట్ అనంతర ఎంపికలో అవకాశం కల్పించాలని బాధితులు కోరుతున్నార.

పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షలు రాస్తున్న యువకులను చూసి 50 ఏళ్లు నిండి 30 ఏళ్లు క్షేత్రస్థాయి అనుభవము విద్యారత కలిగి పరీక్షలు రాసిన సీనియర్లు వీళ్ళతో పోటీపడి నెగ్గాలా, అని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దీనిని నిర్వాహకులు గమనించి క్షేత్రస్థాయి అనుభవము, విద్యార్హత గమనించి సరైన వ్యక్తులను ఎంపిక చేయాలని గత ప్రభుత్వంలో మాదిరిగా రాజకీయ నాయకుల పైరవీలకు పెద్దపీట వేసినట్లు,ఇప్పటికే పైరవీలు స్టార్ట్ చేసుకున్న వారికి కాకుండా నిజమైన అర్హులకు అవకాశం ఇవ్వాలని అనుభవం విద్యార్హత కలగలిసిన సీనియర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. లేకపోతే గతంలో సేవలందించిన వారు అనేక సమస్యలు సృష్టించి నేటికీ ఎదుర్కొంటున్న విషయాన్ని అధికారులు గమనించాలని పైరవీకారులకు కాకుండా సేవలు అందించే వారికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

# పులిగిల్ల అంగన్వాడీ కేంద్రం-3లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**వలిగొండ/అక్షిత న్యూస్:** పోషణ పక్వాడలో భాగంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వలిగొండ మండలంలోని పులిగిల్ల అంగన్వాడీ కేంద్రం 3 లో ప్రీ స్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే, వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ వేముల అనూష హాజరై,మాట్లాడుతూ.. ప్రీ స్కూల్ పిల్లల గ్రాడ్యుయేషన్ డే కి హాజరు కావడం సంతోషంగా ఉంది అని వాళ్ళు నేర్చుకున్న ఆటపాటలు చక్కగా చూపించారు.

ప్రతిరోజు అంగన్వాడి కేంద్రా నికి వచ్చే పిల్లలు చాలా చురుకుగా ఉంటారు అని అన్నారు 80 శాతం బ్రెయిన్ డెవలప్మెంట్ ఈ వయసులో పిల్లల్లో ఎక్కువగా ఉంటుంది అని అంగన్వాడీ నిర్వహించే ప్రీ స్కూల్ కార్యక్రమాల వాళ్ళ పిల్లలు బ్రెయిన్ డెవలప్మెంట్, శారీరక ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుంది అన్నారు.ఈ నిత్య జీవితంలో సమయం లేక పిల్లలకి మొబైల్ ఫోన్లు ఇచ్చి వాళ్ళని మొబైల్ ఫోన్లకి బానిసలయ్యేలా తల్లిదండ్రులు చేస్తున్నారు అని అతిగా మొబైల్ వాడకం మరియు రేడియేషన్ ప్రభావం వల్ల పిల్లల మెదడుపై చాలా చెడు ప్రభావం పడుతుంది అని బయట దొరికే జంక్ ఫుడ్ పిల్లలకు పెట్టడం వలన పిల్లలు ఆరోగ్యశీ మీద చెడు ప్రభావం ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బందారపు మంగమ్మ, చిన్న పిల్లల తల్లులు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


# కవిత దూకుడు!



కవిత దూకుడు పెంచింది.త్వరలో పార్టీని ప్రకటించేం దుకు సమాయత్తం.

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్తపార్టీ ప్రకటన మరో నాలుగు రోజుల్లో రానుంది. ఆమె దూకుడుగా రాజకీయాలు నెరపుతున్నారు. టిఆర్ఎస్ పార్టీ పేరు ఖాళీగా ఉంది కనుక దానిని ఎవరైనా వాడుకోవచ్చని అన్నారు. అయితే ఈ నెల 25న ఆమె పార్టీ ప్రకటించనున్నారు. అప్పుడే పార్టీ పేరు ఏంటన్నది తెలుస్తుంది. ఈలోగా చేరికలను ప్రోత్సహిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, బిసిలు లక్ష్యంగా ఆమె చేరికలను ప్రోత్సహిస్తున్నారు. ఇకపోతే టిఆర్ఎస్ పార్టీని పునరుద్దరించే ఆలోచన ఉన్నట్లు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఇటీవల ప్రకటించారు. దీంతో ఇప్పుడు టిఆర్ఎస్ కవితకు దక్కిందా లేదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే తెలంగాణ ఏర్పడ్డ తర్వాత రెండు పర్యాయాలు అధికారం దక్కడంతో అహంకారంతో విర్రవీగడం, ప్రజలను కావాలనే దూరం పెటట్డం, సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని చెప్పడం లాంటివన్నీ ప్రజలు గమనించారు. బుద్ది చెప్పాలన్న నిర్ణయానికి వచ్చిన ప్రజలు కేసిఆర్‌ను ఓడించారు. ఎపిలో కూడా జగన్ ఇలాగే నిరంకుశంగా పాలించారు. సొంత డబ్బా కొట్టుకోవడం, సొంత ప్రయోజాలే పాలనగా చూడడం, మద్యం, ఇసుక, మట్టి మాఫియాలు పెరగడం వంటి కారణాలన్నీ తోడయ్యాయి. ప్రజాధనంతో విశాఖలో ఇంద్రభవనాలు కట్టుకోవడం వంటివన్నీ ఎదురు దెబ్బతీసాయి. అందుకే 11 సీట్లకే పరిమితం చేశారు. పాలకులు ఒళ్లు దగ్గరపెట్టుకుని పాలించాలి. తెలంగాణలో ఇప్పుడు రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు కూడా ఇదేవిధంగా పనిచేస్తున్నారు. పైకి ప్రజాపాలన అని చెప్పి ప్రకటనలు చేయడం తప్ప, ఒక్క అభివృద్ధి పని జరగడం లేదు. ఇది రేవంత్ కూడా గుర్తించాలి. లేకుంటే కాంగ్రెస్ పార్టీకి కూడా ఇదే గతి పడుతుంది. ఇకపోతే అపర చాణక్యుడిగా పేరొందిన కేసీఆర్ 2023 ఎన్నికల్లో ఓడిపోయాక కనసీం అసెంబ్లీకి రావడం లేదు. ప్రజల్లోకి రావడం లేదు. ఠంచన్‌గా జీతాలు మాత్రం పొందుతున్నారు. ఈ క్రమంలో పార్టీ పేరును మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చే విషయం పరిశీలిస్తున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చాలనుకున్నప్పుడు అది సరైన నిర్ణయం కాదని వచ్చిన విమర్శలను పట్టించుకోలేదు. సరికదా జాతీయ పార్టీగా ప్రకటించి పలు రాష్ట్రాల్లో ఊరేగారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చాలనుకోవడం ఆత్మహత్యాసదశం అవుతుందని వచ్చిన హెచ్చరికలను పెడచెవిన పెట్టారు. తెలంగాణ అన్న పేరుకు దూరమవడం తెలివి తక్కువ నిర్ణయమని గుర్తించలేక పోయారు. పార్టీలోని మెజారిటీ నాయకులు కూడా ఇదే అభిప్రాయంతో ఉండేవారు. అయితే ఎవరూ నోరు విప్పడానికి సాహసించలేకపోయారు. భిన్నాభిప్రాయాలను కేసీఆర్ ప్రోత్సహించేవారు కాదు. ఎవరు కూడా ఆయన నిర్ణయాలను నిలదీసే ధైర్యం చేసేవారు కాదు. ఇది పార్టీలో ప్రజాస్వామ్యం లేదనడానికి నిదర్శనం. కేసిఆర్ చెప్పిందే వేదం అన్నట్లుగా పార్టీ నడిచింది. ప్రాంతీయ పార్టీల్లో ఇది సహజమే అయినా ఆలోచనలను పంచుకోవాలి. కేసీఆర్‌లో అపర చాణుక్యుడని, అనేక తెలివితేటలు ఉన్నాయని, ఆయన వేసే రాజకీయ ఎత్తుగడలకు తిరుగుండదని, ఆయన ఎలా చెబితే అలాగే జరుగు తుందని నమ్మే స్థితికి పార్టీ నేతలు వచ్చారు. ఈ కారణంగానే తెలంగాణ రాష్ట్ర సమితిని జాతీయ పార్టీగా విస్తరించి భారత రాష్ట్ర సమితి పేరిట ఇతర రాష్ట్రాలలో కూడా పోటీ చేసి తగినన్ని సీట్లు గెలుచుకొని కేంద్రంలో చక్రం తిప్పుతానని కేసీఆర్ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. ఇతర ప్రాంతీయ పార్టీల నాయకులను కలిసి తనకు తాను అతిపెద్ద నాయకుడిగా ఊహించుకున్నారు. జాతీయ రాజకీయాల పేరుతో నేల విడిచి సాము చేసిన కేసీఆర్ బొక్కబోర్లా పడ్డారు. తెలంగాణను బాగుచేయకుండా, అవినీతికి గేట్లు తెరిచి, జాతీయ రాజకీయాలు అంటూ కేసీఆర్ ఊరేగడాన్ని తెలంగాణ సమాజం కూడా హర్షించలేదు. ఫలితంగానే 2023లో కెసిఆర్ ఓడించారు. పార్టీలో సమష్టి నిర్ణయాలు, ఆలోచనలకు తావులేకుండా చేయడం వల్లనే కేసీఆర్ రాజకీయంగా దెబ్బతిన్నారు. దీనికితోడు తెలంగాణ ఉద్యమంతో సంబంధం ఉన్న వారిని బయటకు తరిమేశారు. తమకు తిరుగు లేకుండా చూసుకున్నారు. పార్టీలో పోరాటం చేసిన వారెవరూ లేకుండా చేయడం వల్లనే బీఆరఎస్‌కు ప్రస్తుత దుస్థితి ఏర్పడింది. తండ్రి, తనయులదే పెత్తనంగా సాగింది. ఇద్దరు నేతల్లో నియంతృత్వ పోకడలు పెరగడంతో సమష్టి నిర్ణయాలకు ఆస్కారం లేకుండా పోయింది. అధికారంలో ఉన్నప్పుడు తప్పులు చేశామని ఇంత కాలానికి కేటీఆర్ అంగీకరించారు. ఇదొక శుభ పరిణామం. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో, అతిశయంతో వ్యవహరించిన వారికి గుణపాఠాలు తప్పవు. ఎన్టీఆర్ అంతటి నాయకుడు కూడా ఎన్నికల్లో ఓడిపోయారు. ఈ ఉదంతాలు తెలిసి కూడా కేసీఆర్ అదే బాటలో అహంభావంతో వ్యవహరించారు. నేల విడిచి సాము చేశారు. పరాజయం మూటగట్టుకున్నారు. ఏ పార్టీకైనా బలమైన నాయకుడు ఎంత ముఖ్యమో స్వతంత్రంగా ఆలోచించి ప్రజాభిప్రాయాన్ని అధినాయకుడికి నిక్కచ్చిగా చెప్పగలిగిన నాయకులు కూడా అంతే అవసరం. కేవలం కొడుకు, అల్లుళ్లను పట్టుకుని వేలాడడం వల్లనే ఈ దుస్తితి ఏర్పడింది. కూతురు కవిత బయటకు పోయింది. ఆమె పార్టీ పెడితే మొదట దెబ్బతినేది కూడా బిఆరఎస్ అని గుర్తించాలి.





## రేకుర్తి హిందూ సమ్మేళనంలో అలరించిన చిన్నారుల నాట్యప్రదర్శన

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** నగరంలోని రేకుర్తి సాయి మహాలక్ష్మీ ఫంక్షన్ హాల్లో ఆదివారం రాత్రి నిర్వహించిన హిందూ సమ్మేళనంలో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను అలరించాయి.ప్రముఖ కూచిపూడి నృత్య శిక్షకురాలు వేల్పుల స్వప్న కుమారి వద్ద కూచిపూడి నృత్య సాధన చేస్తున్న చిన్నారులు సుహానీ, హియస్వి, శరణ్య,శృతి, దేవణ్షి, మయూఖ, స్ఫూర్తి, విఙ్ఞ్ఞ లు ప్రదర్శించిన నాట్య ప్రదర్శనలు హిందూ సమ్మేళనంలో పాల్గొన్న ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు నృత్య శిక్షకురాలు వేల్పుల స్వప్న కుమారి, చిన్నారులను అభినందించారు.

## సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్స్ ప్రారంభం

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. టి.మంజుల**



**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల మహిళల కోసం, ఈ కళాశాల షాద్‌నగర్ లో ఓల్డ్ నూర్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఉన్నది, 2026-2027 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అందుబాటులో ఉన్న కోర్సులు: బి.ఎస్‌సి (ఎం జెడ్ సి, బిజేడ్సి, ఎమ్మెస్సీఎస్, ఎంపీసీ, ఎంపీసీఎస్), బి.కాం (జనరల్ కంప్యూటర్ అప్లికేషన్స్), బి.ఏ. కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ టి.మంజుల తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినులు తమ సర్టిఫికెట్లు మరియు దోస్త్ నమోదు ఫారంతో కళాశాలను సందర్శించవచ్చు. మరిన్ని వివరాలకు సంప్రదించండి.. 8790326258.

## మహాత్మా బసవ నేటి తరానికి ఆదర్శం

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా బసవ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వారి చిత్రపటానికి పూల మాల వేసారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా బసవ జీవితం, సూత్రాలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు.




సమానత్వం, సామాజిక న్యాయం, నైతిక విలువలను ప్రోత్సహించిన ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమన్నారు. ప్రతి ఒక్కరూ మహాత్మా బసవ ఆదర్శాలను ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.యువత ఆయన సందేశాలను గ్రహించి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం భాగ్యనగర్, న్యూ లేబర్ అడ్డాలో గల హరిహర క్లినిక్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్ పరీక్షలను , నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు, సూచనలు అందజేశారు. డా. రవికాంత్, ఫిజీషియన్ పర్యవేక్షణలో టెక్నీషియన్ జి. రవికుమార్‌ల పర్యవేక్షణలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.క్లబ్ ప్రెసిడెంట్ లయన్ డి. తిరుపతి రెడ్డి, సెక్రటరీ జి. చంద్రశేఖర్, లయన్ ఇ. రమేష్, జిఎల్‌టి కోఆర్డినేటర్ లయన్ ఎం. సత్యనారాయణ రావు పిఆర్‌సి, లయన్ ఎస్. మనోహర చారి పిపి, లయన్ ఎం. మహేందర్ విపి, లయన్ ఎస్. తిరుపతి, లయన్ ఇ. రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## రాగిర్ బాలయ్య కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం...

**నంగునూర్,అక్షిత ప్రతినిధి:**

నంగునూరు గ్రామ నివాసి నిరుపేద కుటుంబానికి చెందిన రాగీర్ బాలయ్య గత వారం క్రితం అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయాడు విషయం తెలుసుకున్న నంగునూరు మాజీ సర్పంచ్ చౌడుచర్ల మమత జయపాల్ రెడ్డి మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుకి, తెలుపగ వారి ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మమత జయపాల్ రెడ్డి 5000/-రూ,,ల ఆర్థిక సహాయం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో నంగునూరు సర్పంచ్ సనాధుల బాల పోచయ్య, ఉప సర్పంచ్, కోల, శ్రీధర్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి రహీం పాషా,గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఉల్లి మల్లయ్య, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, దేవులపల్లి కనకయ్య, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాగీర్ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాగిర్ బాలాజీ, కుల పెద్దలు రాగీర్ రవి, లింగం, తదితరులు పాల్గొన్నారు.



## రైతు మహాసభలకు తరలిరండి..

**ఈనెల 23న జరిగే ప్రారంభ సభను విజయవంతం చేయాలి**

**సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి**

**భద్రాచలంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభల విస్తృత ప్రచారం**



**భద్రాచలం(అక్షిత ప్రతినిధి):**

ఈనెల 23 24 25 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో జరగనున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల సందర్భంగా 23 వ తారీఖున జరిగే ప్రారంభ సభకు వేలాదిగా తరలి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని 11 14 వార్డు కమిటీల ఆధ్వర్యంలో రైతు మహాసభల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రైతు సంఘం రాష్ట్ర మహాసభలు కొత్తగూడెంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు రైతు సంఘం అఖిలభారత అధ్యక్ష కార్యదర్శులు అశోక్ దావలె విజ్జు కృష్ణన్ తోపాటు ప్రధాన నాయకత్వం పాల్గొంటున్నారని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చిస్తారని అన్నారు. భవిష్యత్తులో రైతు సమస్యల పరిష్కారం కోసం నిర్వహించబోయే పోరాటాలను రూపొందిస్తారని నర్సారెడ్డి స్పష్టం చేశారు. మోడీ తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆల్ ఇండియా కిసాన్ మహాసభ నిర్ణయాత్మక పాత్ర పోషించిందని మహత్ర ఉద్యమం తర్వాత జరిగే రాష్ట్ర మహాసభలు కొత్తగూడెంలో జరగటం ప్రత్యేకమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని ఎన్నో ప్రత్యేకతలు కలిగిన ఈ మహాసభల విజయవంతనికై పార్టీ శ్రేణులు విస్తృతంగా కృషి చేయాలని నర్సారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ సభ్యులు పుణ్యవతి గణపతి అమ్మ సావిత్రమ్మ స్వరూప శివకుమారి తడికల కుమారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కార్మిక సంఘాల నుండి ఐఎఫ్‌టియులో చేరిక

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**




తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలో వివిధ కార్మిక సంఘాల నుండి భారత కార్మిక సంఘాల సమాఖ్య లో చేరడం జరిగింది. ఎండి. జానీ బేగం అధ్యక్షతన భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కే మదార్, ఉపాధ్యక్షులు కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి సమక్షంలో కార్మికులు చేరడం జరిగింది.ఈ చేరిక సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కే మదార్. ఉపాధ్యక్షులు కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం నాడు తిరుమలగిరి ప్రాంతం నుండి వివిధ కార్మిక సంఘాల నుండి 35మంది ఐఎఫ్టియు లో చేరడం అనేది ఈప్రాంత కార్మిక వర్గ పోరాటాలను బలోపేతం చేయడానికి దోహదపడుతుంద న్నారు. దేశవ్యాప్తంగా ఐఎఫ్‌టియు సంఘటిత. అసంఘ టిత రంగ కార్మికుల హక్కుల కోసం నిజాయితీగా నిరంతరం పనిచేస్తుందని అన్నారు.

ప్రధానంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి జీవిత భద్రత లేకుండా పోయిం దని, వారికి ఎలాంటి హక్కులు సైతం లేకుండా జీవితా లను వెల్లదీస్తున్నారు. అనేక మంది కార్మికుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న చట్టాలను, హక్కులను ప్రభుత్వాలు కాలరస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లుగా సవరణ చేసిందని, ఈ కార్మిక చట్టాల సవరణ పూర్తిగా కార్పొరేట్ శక్తులకు, బడావ్యాపారస్తులకు అనుకూలంగా ఉన్నాయ న్నారు. కార్మికుల శ్రమను పారిశ్రామిక వేత్తలకు దోచిపెట్టే విధంగా కార్మిక చట్టాల సవరణ చేసిందని. కార్మికులకు తీవ్రనష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిధ రంగాల లో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికులకు భద్రతతో కూడిన హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భారత కార్మిక సంఘాల సమాఖ్య నిరంతరం కార్మికుల పక్షాన దృఢంగా నిలబడి పోరాడుతుందని అన్నారు. సోమ వారం నాడు తిరుమలగిరి ప్రాంతం నుండి వివిధ రంగాల కార్మికులు ఐఎఫ్‌టియులో చేరడం ఈప్రాంత కార్మిక ఉద్యమాలను బలోపేతం చేయడానికి దోహద పడుతుందన్నారు.

ఈకార్యక్రమంలో విశ్వనాథం, రావుల మల్లేశ్, వెంకటయ్య, నర్సమ్మ, మంగమ్మ, లక్ష్మీ, పద్మ, కుమారి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## అయిజ తహసిల్దార్ కార్యాలయంలో శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి

**గద్వాల, అక్షిత న్యూస్:** అయిజ పట్టణంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయిజ మండల తహసిల్దార్ ఎన్. జ్యోతి, వ్యవసాయాధికారి జనార్ధన్ పాల్గొని బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.



ఈ సందర్భంగా తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ, 12వ శతాబ్దంలోనే కుల, వర్ణ, లింగ వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయవాది బసవేశ్వరుడని కొని యాడారు. ఆయన బోధించిన 'కాయకమే కైలాసం' అనే సూక్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని, సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని ఆ మహనీయుడికి అంజలి ఘటించారు.



## రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌ని కలిసిన తోటపల్లి ప్రజాప్రతినిధులు

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:**

హైదరాబాదులోని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కొందరి పేదవారికి ఇండ్ల నిర్మాణానికి సహకరించాలని కోరిన గ్రామ ప్రజాప్రతినిధులు.దానికి సానుకూలంగా స్పందించిన ఉప్పల వెంకటేష్ ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగు రమణమ్మ సత్యనారాయణ,గ్రామ ఉపసర్పంచ్ కంపిల్లా భీమయ్య, ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం దారమోని గణేష్,వార్డు సభ్యులు పరశు రాములు,వెంకటయ్య,అర్జున్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాదుల రామచంద్రయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** రాజగోపాల్ పేట బిజెపి కార్యకర్త జాదుల రామచంద్రం అనారోగ్యంతో చనిపోయాడు.అట్టి విషయాన్ని స్థానిక కార్యకర్తలు నంగునూరు మండల సీనియర్ నాయకులకు తెలుపగావారు. ఈ విషయాన్ని స్థానిక ఎంపీ రఘునందన్ రావు కు తెలుపగా, ఆదేశానుసారం మండల నాయకులు వాసర యాదమల్లు, పప్పు సురేందర్ రెడ్డి, కోల శ్రీకాంత్ గౌడ్‌లు కలిసి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొల్లు సందీప్, కుందేటి సత్యం, వార్డ్ మెంబర్ ముక్క అనిల్, మధు యాదవ్, శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రాధాన్యత క్రమంలో నగరపాలక సంస్థ ప్రజావాణీ దరఖాస్తులను పరిష్కరించాలి

**- మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** నగరపాలక సంస్థ ప్రజావాణీ దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ప్రజా వాణీ జరిగింది. కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్ పలు విభాల అధికారులు ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.



ప్రజా వాణీ మొత్తం 22 దరఖాస్తులు రాగా ఇందులో ఇంజనీరింగ్ 6, టౌన్ ప్లానింగ్ 10, రెవెన్యూ 6, చొప్పున దరఖాస్తులు రావడం జరిగింది. దరఖాస్తుల పరిష్కారం సంబంధించి సెక్షన్ల వారిగా దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# ఇంటర్ ఫలితాల్లో మైనారిటీ గురుకుల విద్యార్థులకు ప్రతిభ

**మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పడిశెట్టి సంపత్**


Dr.Pidishetti Sampath, Principal




**కరీంనగర్ అక్షిత బ్యూరో:** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ప్రథమ, ద్వీతీయ సంవత్సర ఫలితాల్లో మైనారిటీ గురుకుల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని మానకొండూర్ తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల బాలుర -1 ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. ఎంపీసీ / బైపీసీ విభాగంలో హుజురాబాద్ బాలుర కళాశాలలో ద్వీతీయ సంవత్సరంలో ఎన్.రాజకుమార్ స్వామి 948 /1000 , అంజన్న 900 /1000 ఎం.రాహుల్ 916 /1000 , శ్రీనాథ్ రెడ్డి 913 /1000 అలాగే ప్రథమ సంవత్సరంలో మొహమ్మద్ హనీఫ్ 447 /470 , మొహమ్మద్ సమీర్ 445 /470 , షేర్ ఖాన్ 431 /440 , పి.రోహిత్ 431 /440 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ కుమారస్వామి తెలిపారు. ఆర్ట్స్ విభాగంలో మానకొండూర్ బాలుర కళాశాలలో ప్రథమ సంవత్సరంలో మనోజ్ 460 /500 , ఎండీ. రెహాన్ 446 /500 , రాజేష్ 442 /500 , ఎం.సాగర్ 433 /500 ద్వీతీయ సంవత్సరంలో ఎండీ. అష్రాఫ్ 866 /1000 , సి.హెచ్ చందు 857 /1000 , డి.అభిషేక్ 828 /1000 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. అదేవిధంగా బాలికల కళాశాలల్లో కరీంనగర్ గర్ల్స్ -2 ఎంపీసీ / బైపీసీ విభాగంలో ద్వీతీయ సంవత్సరంలో తబస్సుమ్ లారా 988 /1000 ,అఫ్రీన్ ఫాతిమా 982 /1000, సాజిదా 981 /1000 ఆలాగే 900 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు సంఖ్య గణనీయంగా ఉన్నారని ప్రథమ సంవత్సరంలో అలీజా మరియం 459 /470 , మెహరోజ్ తంకీన్ 458 /470 , షైక్ సుహానా 450 /470 లతో 400 పైగా మార్కులు సాధించిన వారు 30 మంది ఉన్నారని ప్రిన్సిపాల్ ఎన్. సరిత ఈ సందర్భంగా తెలిపారు. ఆర్ట్స్ విభాగంలో చొప్పదండి బాలికల కళాశాలలో ద్వీతీయ సంవత్సరంలో జాస్మిన్ 965 /1000 , మౌనిక 959 /1000 , పావని 957 /1000 , శిరీన్ 950 /1000, రుత్విక 933 /1000 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ జి.వారుణీ తెలిపారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ మాట్లాడుతూ విద్యార్థులు కృషి , ఉపాధ్యాయుల అంకితభావం, క్రమశిక్షణతో కూడిన విద్య విధానం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. మైనారిటీ గురుకులాల కో ఆర్డినేటర్ రమేష్ లాల్ హత్కర్, విజిలెన్సు అధికారులు ఎం.డి.అక్రమ్ పాషా, ఇంతియాజ్ అలీ, అకాడమిక్ కో ఆర్డినేటర్ ఎం.డి మీరాజ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మైనారిటీ గురుకులాల సొసైటీ అధ్యక్షులు ఫహీమ్ ఖురేషి, సెక్రటరీ బి. షఫీఉల్లా, డి.ఐ .ఓ సుభాన్ లకు ప్రిన్సిపాళ్లు కృతజ్ఞతలు తెలిపారు.మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని ఇట్టి అవకాశాన్ని మైనారిటీలు వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 7995057932కు సంప్రదించాలని కోరారు.

# సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**మండల ఎంపీఓ రాముడు**



**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** సర్పంచులు గ్రామాల అభివృద్ధి వైపు దృష్టి సారించాలని మండల ఎంపీ ఓ రాముడు అన్నారు. సోమవారం లింగాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ ఓ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీ ఓ రాముడు మాట్లాడుతూ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సమిష్టిగా కృషిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు నందించాలని కోరారు. గ్రామాలలో అభివృద్ధికి ఖర్చుపెట్టిన బిల్లులు ఎప్పటికప్పుడు ఎంబి రికార్డు చేసే విధంగా ఏఈలతో కలిసి ఎప్పటికప్పుడు బిల్లులు చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవో కార్యాలయం తరఫున సలహాలు సూచనలు కావాలంటే అడగాలని కోరారు. గ్రామ అభివృద్ధికి సర్పంచులతోపాటు పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని అన్నారు. సర్పంచ్లకు ఉపసర్పంచ్ లకు గ్రామపంచాయతీ డిజిటల్ కి లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పబ్బతి శ్రీను యాదవ్. లావుడియా శ్రీను. రవీందర్ నాయక్. కాట్రా శ్రీశైలం. శివకుమార్. నిరంజన్ తోపాటు పంచాయతీ కార్యదర్శులు చంద్రయ్య సత్యనారాయణ వెంకటేష్ లలిత రేణుక శకుంతల బాలస్వామి మల్లేష్ భానుచందర్ తో పాటు అన్ని గ్రామాల సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా బసవేశ్వర జయంతి

**మహాత్మా బసవేశ్వరుడికి ఘన నివాళులు అర్పించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి**

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** మహాత్మ బసవేశ్వర జయంతి సందర్భంగా టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డిలోని బసవేశ్వర విగ్రహాలకు పూల మాలలు సమర్పించారు. మొదట సంగారెడ్డి పట్టణంలోని ఎలక్ట్రిసిటీ కార్యాలయంలో ఉన్న విగ్రహానికి పూల మాలలు




వేసి నివాళులు అర్పించారు., ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. తరువాత బైపాస్ రోడ్డులోని బసవేశ్వర విగ్రహానికి ఆమె పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో నిర్మలా జగ్గారెడ్డిని, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాయకమే కైలాసం అని మహాత్మా బసవేశ్వరుడు శ్రమ యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పాడన్నారు. సామాజిక సంస్కరణ కోసం, సామాజిక అసమానతలు, కుల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్తగా బసవేశ్వరుడి పాత్రను నిర్మల జగ్గారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, నాయకుడు కూన సంతోష్, కౌన్సిలర్లు వంశీ, సతీష్ రెడ్డి, హరిష్, లింగాయత్ సమాజ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# సగర సంఘం జిల్లా కమిటీలో చోటు

**వనపర్తి అక్షిత ప్రతినిధి:** కొత్తకోట మున్సిపాలిటీకి చెందిన సగర సంఘం నాయకులకు వనపర్తి జిల్లా సగర ఉప్పర సంఘంలో చోటు కల్పించారు. సగర సంఘం అధ్యక్షులు మోడల తిరుపతయ్య ఆధ్వర్యంలో జిల్లా కమిటీలో నియమించిన వారికి నియామక పత్రాలు అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు పోతులపల్లి నరేంద్ర సగర, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ పి




సురేష్ సగర, జిల్లా సంయుక్త కార్యదర్శి పి. వినోద్ సగర, జిల్లా లీగల్ అడ్వైజర్ పి. శంకర్ సగర, జిల్లా ప్రచార కార్యదర్శి సి. ఎల్లస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా సి. కురుమూర్తి, జేసిబి అరుణ్ లను నియమించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం బలోపేతానికి అందరూ కలిసి పనిచేయాలని అధ్యక్షులు పిలుపునిచ్చారు.

# మహాత్మ బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త

**-రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**




**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** విశ్వగురు, మహాత్మ బసవేశ్వర 893 వ జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సోమవారం జోగిపేట చౌరస్తాలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త, దార్శనికుడు, కవి, రాజనీతిజ్ఞుడుగా అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. వారి బోధనలు, ఆశయాలు ఆచరణీయమన్నారు. పనే ప్రత్యక్ష దైవం అని వారు బోధించారన్నారు. ప్రతి వ్యక్తి తన కష్టార్జితంతో జీవించాలని, శ్రమకు గౌరవం ఇవ్వాలని వారు చాటి చెప్పారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, లింగాయత్ సమాజం, సామాజికవేత్తలు, తది తరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా నేటి నుంచి 26వ తేదీ వరకు అన్ని సంక్షేమ వసతిగృహాలు పాఠశాలల్లో నిర్దేశించిన ప్రత్యేక కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మంది రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అధికారులందరూ తమ కేటాయించిన ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు సందర్శించి ఆయా పాఠశాలల్లో కిచెన్ పరిశుభ్రత, ఇతర సానిటేషన్ కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలల్లో మెస్ కమిటీలు యాక్టివ్‌గా ఉన్నాయా లేదా తనిఖీ చేయాలన్నారు. స్టాక్ రిజిస్టర్ లలో మెస్ కమిటీ విద్యార్థులు సంతకాలు చేస్తున్నారా లేదా తనిఖీ చేయాలని సూచించారు. అదే విధంగా కిచెన్, మెస్ పరిశుభ్రతతో పాటు వంట సామాగ్రి ఎక్స్పైరీ డేట్ ను కూడా తనిఖీ చేయాలని సూచించారు. సూపర్వైజర్ రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్నారా లేదా అనే అంశాన్ని కూడా తనిఖీ చేయాలన్నారు. ఇక సంక్షేమ వసతి గృహాలు పాఠశాలలకు సంబంధించి ఏమైనా మరమ్మతులు అవసరం ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పంపించిన గూగుల్ ఫామ్ లో నమోదు చేయాలని సూచించారు. వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు విద్యార్థులకు టాలెంట్ ఫెస్టివల్ పేరుతో క్విజ్, డిబేట్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మూడో రోజున అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యా సంస్థల్లో ఏమైనా మరమ్మతులు చేయాల్సి ఉంటే వాటిని పూర్తిచేయాలని ఆదేశించారు. నాలుగో రోజున విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న సౌకర్యాలపై వివరించాలని తెలిపారు. తదుపరి రోజుల్లో విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, సమ్మర్ క్యాంప్స్, బడిబాట



కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

**పోస్టర్ల ఆవిష్కరణ**


ఎండాకాలంలో వేడి నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ను కలెక్టర్, ఇతర జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ స్కీంకు సంబంధించిన పోస్టర్ను కూడా ఈ సందర్భంగా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, జడ్పీ సీఈవో యాదయ్య, హౌసింగ్ పీడీ విఠోబా, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రామన్న ఉప్పల వెంకటేష్ మరియు గ్రామస్తుల ఆర్థిక చేయూత

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు విఠాయిపల్లి గ్రామానికి చెందిన ఊరటి మల్లయ్య కుటుంబానికి గ్రామస్తులు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. మల్లయ్య సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఆ కుటుంబానికి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం చేసి అండగా నిలవాలని స్థానికులు నిర్ణయించారు. దీంతో గ్రామస్థులు, మిత్రులు 72 వేలు మరియు ప్రముఖ సంఘ సేవకులు,పాపిశెట్టి రామన్న 5000 వేలు ఆర్థిక సహాయం అందించారు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ 3 వేల రూపాయలు విరాళాలు పోగు చేసి 78,000 వేల రూపాయలను బాధితమృతుని కుటుంబానికి



అందజేశారు. సహాయం అందించిన గ్రామస్తులకు, పాపిశెట్టి రాము, ఉప్పల వెంకటేష్‌లకు మృతుడు మల్లయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




# ఇళ్ల గణన ప్రక్రియలో భాగంగా ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు ఇళ్ల గణన ప్రక్రియలో భాగంగా ప్రతి అంశం పై అవగాహన కలిగి వుండాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన జనాభ గణన మొదటి విడత ఇళ్ల గణన కార్యక్రమములో భాగంగా ఎన్యూమరేటర్లు, సూపెరవైజర్లు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హరిత హాజరయ్యారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జనాభ గణన 2027 లో భాగంగా మొదటి విడత మె- 11 నుండి జిల్లాలో ఇళ్ల గణన కార్యక్రమము చేపట్టడం జరుగుతుందని, ఇళ్ల గణన ప్రక్రియలో భాగంగా ఇంటి యజమాని నుండి తీసుకోవలసిన వివరాలపై ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు, ప్రతి అంశం పై అవగాహన కలిగి వుండాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇళ్ల గణన ప్రక్రియను చేపట్టాలన్నారు. హౌసింగ్ బ్లాక్ పై పూర్తి అవగాహన ఉండాలన్నారు.

ఈ కార్యక్రమములో ఎన్యూమరేటర్లు, సూపెరవైజర్లు, ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.





# అమృత్ పథకాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వినతి

**వనపర్తి అక్షిత ప్రతినిధి:** కొత్తకోట పురపాలక సంఘానికి అమృత పథకం క్రింద 2023లో కొత్తకోట ప్రజల మంచినీటి అవసరాల దృష్ట్యా మంజూరి అయినా 14.95 కోట్ల నిధుల పనులను చేయడంలో ఆలస్యం చేస్తున్నారని, త్వరితగతిన పనులను ప్రారంభించి పూర్తి చేయించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ కొత్తకోట పట్టణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి శ్రీనివాసరెడ్డి పట్టణ అధ్యక్షులు, కొమ్ము భరత్ భూషణ్ జిల్లా ఉపాధ్యక్షులు, రాసమోని సాయిరాం, మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి, నెల్లికంటి శ్రీకాంత్ రెడ్డి, సత్యం సాగర్, గండు రవీందర్ గౌడ్, రాజారాం యాదవ్, గట్టు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు అండగా నిలవడం మన కర్తవ్యం

**సామాజిక సేవతో ఆత్మసంతృప్తి కలుగుతుంది**

**వృద్ధులకు బియ్యం వితరణ చేసిన మాజీ మంత్రి**

**జిల్లా మీడియా కన్వీనర్ అశోక్**

**వనపర్తి అక్షిత ప్రతినిధి:** వృద్ధులకు అండగా నిలవడం మన కర్తవ్యం అని , సామాజిక సేవతో ఆత్మసంతృప్తి కలుగుతుందని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నారు. చౌడేశ్వరి మాత వృద్ధాశ్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రెండు క్వింటాళ్ల బియ్యం వితరణ చేశారు. నిరంజన్ రెడ్డి తరపున బియ్యాన్ని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గతంలో



వృద్ధాశ్రమానికి ఐదేండ్లు అల్పాహారం, భోజనం అందించారని అన్నారు. ఇటీవల ఆశ్రమ నిర్వాహకులు ఎస్.రాము తమకు సహాయం అందించాలని కోరగా స్పందించిన ఆయన రెండు క్వింటాళ్ల బియ్యం వితరణ చేస్తూ ఇతరత్ర అవసరాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం.పరంజ్యోతి, సూర్యవంశం.గిరి, స్టార్.రహీమ్, సునీల్ వాల్మీకి, గౌడ్ నాయక్, కృష్ణయ్య, రాజు తదితరులు ఉన్నారు.

# ఖమ్మంలో టీడీపీ జాతీయ నాయకులకు సన్మానం

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ కమిటీలో స్థానం పొందిన పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు కి జాతీయ అధికార ప్రతి నిధులుగా నియమితులైన నన్నూరి నర్సిరెడ్డి తిరునగరి






జోష్ణని శాలువాతో సత్కరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు మండూరి సాంబశివరావు.తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు గుత్తా సీతయ్య వడ్డెం విజయ్ మహిళా నాయకురాలు చలసాని ఝాన్సీ రాణి వాసిరెడ్డి స్వాతి చెరుకూరి చలపతిరావు బానోత్ చిట్టిబాబు నాయుడు రామకోటి తదితరులు సన్మానించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




## సమానత్వం మానవత్వానికి ప్రతీక బసవన్న

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** బసవ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ నగరంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్‌లో ఉన్న బసవేశ్వరుని విగ్రహానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 12వ శతాబ్దంలో జీవించిన మహానుభావుడు బసవేశ్వరుడు సమానత్వం, మానవత్వం, నీతి, ధర్మాలకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా సమాజాన్ని ఒక కుటుంబంలా చూడాలనే ఆయన ఆలోచనలు నేటికీ ఎంతో అనుసరనీయమని అన్నారు. బసవేశ్వరుడు చూపిన మార్గం మనం కలిసి నడవాలని, ప్రతి మనిషిలోని మంచితనాన్ని గుర్తించి అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడమే జీవిత పరమార్థమని పేర్కొన్నారు. శ్రమకు గౌరవం ఇవ్వాలని, కాయకష్టంతో



జీవించే వారిని గౌరవించాలని బసవేశ్వరుడు ఉపదేశించారని ఆయన గుర్తుచేశారు. సమాజంలో ఉన్న అసమానతలు, మూఢనమ్మకాలు, అహంకారం, ద్వేషాలను తొలగించి ప్రేమ, దయ ,కరుణ తో సామరస్యంగా జీవించాలని ఆయన సందేశం ఇచ్చారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని బాటలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ గోనెల శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, కార్పొరేటర్లు , మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేసవి త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

**- జిల్లా కలెక్టర్ హరిత**

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** వేసవి కాలం దృష్ట్యా మారుమూల గ్రామాల ప్రజలకు త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మిషన్ భగిరథ జిల్లా కార్యాలయం పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. హాజరు రిజిస్టరు పరిశీలించి అధికారులు, ఉద్యోగులు సమయ పాలన పాటించి ప్రజలకు మేలైన సేవలు అందించాలన్నారు. ఈ సందర్భశీగ కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సీజన్ దృష్ట్యా మారుమూల గ్రామాలకు మిషన్ భగిరథ నీరు అందించాలన్నారు. ఎక్కడైన నీళ్ళ సరఫరాలలో జాప్యం




జరిగితే వెంటనే ఇంజినీరింగ్ అధికారులు,మరమ్మత్తులు చేపట్టి వెంటనే నీరు అందించాలన్నారు. నీరు సరఫరా కాని చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో పని చేసి త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా సమిష్టితో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమములో మిషన్ భగిరథ ఈ ఈ సిద్దిక్ మిషన్ భాగిరథ, పంచాయతి రాజ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగణన ప్రక్రియ శిక్షణ తరగతులు ప్రారంభం

**జనగణన ప్రక్రియపై సూచనలు చేసిన మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**

జనగణన ప్రక్రియను పకడ్బందీగా పారదర్శకంగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో సోమవారం ఓ ప్రైవేటు కళాశాలలో జనగణన శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. ఈ శిక్షణ తరగతులు 30 వ తేదీ వరకు మాస్టర్స్ ట్రైనర్లతో ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు బ్యాచ్ ల వారిగా చేపట్టబోయే జనగణన పై శిక్షణ తరగతులు జరగనున్నాయి. నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించి మొదటి రోజు శిక్షణ తరగతులను తనిఖీ చేసి పరిశీలించారు. జనగణన ప్రక్రియ ఫీల్డ్ లెవల్ విధుల నిర్వహణ, నియమ నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై శిక్షణ తరగతుల్లో దిశానిర్దేశం చేయాలని ట్రైనర్లను ఆదేశించారు. అనంతరం ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు పలు




సూచనలు చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిదిలో త్వరలో చేపట్ట బోయే జన గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలన్నారు. హౌస్ లిస్టు బ్లాక్‌ల ప్రకారం ఎన్యూమరేటర్లు సూపర్ వైజర్లు ప్రతి ఇంటిని సందర్శించి డాటా సేకరించాలన్నారు.

డేటా సేకరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీస్కోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలని ఖచ్చితమైన సమాచారం సేకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జనగణన ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి వారు స్వచ్ఛందంగా సమాచారం తెలిపేలా ప్రోత్సహించాలని సూచించారు. జనగణనను సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. 666 హౌజ్ లిస్ట్ బ్లాక్‌ల ప్రకారం 855 మంది ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు జనగణన చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు వేణు, శ్రీధర్, జనగణన ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి శ్రీ బసవేశ్వరగారి చరిత్రను భావితరాలకు అందించాలి

**జిల్లా కలెక్టర్ హరిత**

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** మహర్షి శ్రీ భసవేశ్వరుడి జీవిత చరిత్రను భావితరాల వారికి అందించాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అద్వర్యంలో ఏర్పాటు చేసిన మహర్షి శ్రీ భసవేశ్వర జయంతి కార్యక్రమానికి ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటి చైర్మన్ ఇరుకుల్లా మంగ, గారితో కలిసి కలెక్టర్ హరిత శ్రీ మహర్షి భసవేశ్వర చిత్ర పటానికి పులా మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహర్షి భసవేశ్వరుడు 12 వ శతాబ్దపు గొప్ప భారతీయ తత్వ వేత్త కలి, సంఘ సంస్కర్త లింగాయత్ స్థాపకుడని కలెక్టర్ అన్నారు. సమాజంలో కుల వివక్షత వార్ల బేదాలు లింగ వివక్షకులకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయ వాదీ అన్నారు. సమానత్వం



ప్రేమ భక్తీ బోదిస్తూ కుల వ్యవస్థపై తీవ్రంగా పోరాటం చేశారన్నారు. అయనను విశ్వగురు అని కుడా పిలుస్తారని తెలిపారు. అలాంటి మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకొని భావితరాల వారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## "బాధితులకు సౌకర్యంగా.. ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు సేవలు"

**- జిల్లా ఎస్పీ డి.జానకి**

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:**

మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపిఎస్ గారు తెలియజేయునది ఏమనగా, బాధితులకు మరింత సౌకర్యం కల్పించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ "ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు" సేవలను అమలు చేస్తోంది.

ఈ సేవ ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు మరియు పోలీస్ స్టేషన్‌కు స్వయంగా రాలేని పరిస్థితుల్లో ఉన్న బాధితులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

లైంగిక నేరాలు, హత్యాయత్నం, గాయపరిచే ఘటనలు, దొంగతనం, దోపిడీ, చోరీ వంటి ఆస్తి సంబంధిత నేరాలు, అలాగే పోక్సో, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ, బాల్య వివాహ నిరోధక చట్టాల పరిధిలోని కేసులలో బాధితులు ఫోన్ ద్వారా సమాచారం అందించిన యెడల, వెంటనే పోలీసులు బాధితుల నివాసం లేదా వారికి అనుకూలమైన ప్రదేశానికి వెళ్లి ఫిర్యాదు స్వీకరిస్తారు.

ఫిర్యాదుదారు స్వయంగా రాయలేని పరిస్థితుల్లో, పోలీసు అధికారులు బాధితుని వాంగ్మూలాన్ని వారి భాషలో నమోదు చేసి చదివి వినిపించి, వారి సమ్మతితో సంతకం తీసుకుంటారు. అనంతరం అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దాని ప్రతిని బాధితునికి అందజేస్తారు.

మహిళలు మరియు పిల్లల కేసులలో మహిళా పోలీసు అధికారిని తప్పనిసరిగా పంపిస్తారు. అవసరమైతే ఇంటర్ప్రె




టర్ లేదా ప్రత్యేక ఉపాధ్యాయుల సహకారంతో వాంగ్మూలం నమోదు చేయబడుతుంది. అదేవిధంగా, సంఘటన స్థలాన్ని రక్షించడం మరియు సాక్ష్యాల సేకరణ వంటి చర్యలు వెంటనే చేపడతారు.

ఈ విధానం ద్వారా ఫిర్యాదు నమోదు ప్రక్రియ వేగవంతం అవుతుంది మరియు బాధితులకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లే అవసరం తగ్గుతుంది.

జిల్లా ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేయాలని కోరడమైనది. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తున్నది.



## ప్రజల దాహార్తిని తీర్చే ప్రయత్నం చేస్తున్నాం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:**

మహబూబ్ నగర్ నగరంలోని గడియారం చౌరస్తా వద్ద ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ఉండేలా తన స్వంత నిధులతో యెన్నం జలధార పేరుతో వ్యాపారులకు ఉచితంగా కూల్ వాటర్ క్యాన్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గడియారం చౌరస్తా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒక ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉండడంతో ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు ఇక్కడికి రాకపోకలు సాగిస్తారని తెలిపారు. షాపులకు వచ్చే కస్టమర్లు, అక్కడ పనిచేసే కార్మికులు, వ్యాపారులు అందరికి స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా " యెన్నం జలధార" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని నగరంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించనున్నట్లు వెల్లడించారు. గడియారం చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ద్వారా ఎవరైనా రూపాయి కూడా చెల్లించకుండా ఉచితంగా కూల్ వాటర్ పొందేలా సదుపాయం కల్పించామని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రస్తుతం వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరికలను గమనించాలని, ప్రతి ఒక్కరూ తరచూ నీరు తాగుతూ డీహైడ్రేషన్‌కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని




ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ అనురాధ చిన్నా, పెద్ద గొల్ల నర్సింహులు , మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, నాయకులు అజ్మత్ అలీ, మున్నూరు రవి తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ అధికారిని నియమించాలి

**మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్**

**ఆలేరు/ అక్షిత న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ కమిషనర్, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సి డి ఎమ్ ఏ) టి కే శ్రీదేవి (ఐ ఏ ఎస్) ని హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ప్రసాదాన్నీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి సి డి ఎమ్ ఏ తమ సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరనైనది తదుపరి డి టి సి పి ని కలిసి, ఆలేరు మున్సిపాలిటీకి టౌన్ ప్లానింగ్ అధికారి ని కోటాయించవలసినదిగా కోరడమైనది.






అనంతరం ఈ ఎన్ సి ని కలిసి ఆలేరు మున్సిపాలిటీ కి ఏ ఈ ని కోటాయించడం తో పాటు 15 కోట్ల నగర అభివృద్ధి నిధుల పనులు మరియు 15 కోట్లు టి యు ఎఫ్ ఐ డి సి నిధుల పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు సహకరించ వలసినదిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ పాల్గొనడం జరిగింది.



## నిర్మల్‌లో కోతుల పట్టివేత ప్రారంభం

**కావ్వాల్ అటవీ ప్రాంతానికి తరలింపు**

**- పట్టణ ప్రజలకు త్వరలో ఉపశమనం**

**నిర్మల్, అక్షిత బ్యూరో:** నిర్మల్ పట్టణంలో గత కొంతకాలంగా స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల సమస్య పరిష్కారానికి మున్సిపల్ శాఖ చర్యలు ప్రారంభించింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు, పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి ఆధ్వర్యంలో కోతుల పట్టివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో



భాగంగా ప్రత్యేకంగా కోతులను పట్టే నిపుణులను నియమించి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కోతులను పట్టిస్తున్నారు. పట్టిన కోతులను కావ్వాల్ అటవీ ప్రాంతానికి తరలించి అక్కడ విడిచిపెట్టే ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా, కోతులను పట్టణ శివారులో లేదా సమీప ప్రాంతాల్లో మళ్లీ విడిచిపెడితే గుర్తించేందుకు వాటిపై ప్రత్యేక రంగులు పూస్తున్నారు. ఈ చర్యల ద్వారా కోతుల తిరిగి ప్రవేశాన్ని నివారించాలనే లక్ష్యంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

ఈ కోతుల పట్టివేత కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని, త్వరలోనే పట్టణ ప్రజలకు కోతుల సమస్య నుండి పూర్తిస్థాయిలో ఉపశమనం లభిస్తుందని వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి తెలిపారు.

## ఘనంగా జగజ్యోతి మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**

కరీంనగర్ లో జగజ్యోతి మహాత్మా బసవేశ్వర 893 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం సుభాష్ నగర్ లో వీరశైవ లింగాయత్ ఆద్వర్యంలో జరిగిన జయంతి వేడుకలకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బసవేశ్వర



విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వీరశైవ మహా సభలో బసవేశ్వర సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కుల రహిత, సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త బసవేశ్వరుడు అని కొనియాడారు. ఆయన అందించిన 'కాయకమే కైలాసం' అనే సిద్ధాంతం నేటికీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం బసవన్న చేసిన పోరాటం మరువలేమన్నారు. బసవన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.కులమతాలకు అతీతంగా మానవత్వాన్ని చాటిన మహనీయుడు బసవేశ్వరుడు. ఆయన మార్గంలో నడవడం మనందరి బాధ్యత అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరశైవ, లింగాయత్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని పట్టణంలో రాజీవ్ నగర్‌లో గల కస్తూరిబా గాంధీ బాలికల



విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. వంటశాల, సామాగ్రి నిల్వ గదిని పరిశీలించి ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని సూచించారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో అనుత్తీర్ణులైన విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల తీరును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆదర్శ పాఠశాలల వసతి గృహాన్ని సందర్శించి కొనసాగుతున్న పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ డంప్ యార్డ్‌పై బీజేపీ యుద్ధభేరీ

- అవసరమైతే న్యాయపోరాటానికి సిద్ధం కండి
- బీజేపీ శ్రేణులకు బండి సంజయ్ పిలుపు


**కరీంనగర్, అక్షిత బ్యూరో:** హుజూరాబాద్ శివారులో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ యుద్ధ భేరీ మోగించింది. నిరసనలు, రాస్తారోకోలు, ధర్నాలు, దీక్షలుసహా వివిధ రూపాల్లో ఉద్యమాన్ని తీవ్ర తరం చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చేదాకా పోరాటాలను కొనసాగించేందుకు సిద్ధమవుతోంది.

బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో హుజూరాబాద్ నియోజక వర్గ బీజేపీ నాయకులు సోమవారం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌తో భేటీ



అయ్యారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయంతో హుజూరాబాద్ ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఈ సందర్భంగా ఆయా పార్టీ శ్రేణులు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

డంపింగ్ యార్డ్ ఏర్పాటైతే ఆ పరిసరాల్లో నివసించే ప్రజల బతుకులు దుర్భరంగా మారతాయని ఈ సందర్భంగా బండి సంజయ్ అన్నారు. డంపింగ్ యార్డు ఉంటే తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, హుజూరాబాద్ యువతకు పెళ్లి సంబంధాలు కూడా వచ్చే పరిస్థితి ఉండదని చెప్పారు. కరీంనగర్ డంపింగ్ యార్డుతో చుట్టుపక్కల ప్రజలు పడుతున్న బాధలను కళ్లారా చూశానని, అలాంటి పరిస్థితి ఎవరికీ రావొద్దని అన్నారు. హుజూరాబాద్ ప్రజల ఆందోళన సహేతుకమైన నేపథ్యంలో బీజేపీ పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా బండి సంజయ్ సూచించారు. అనంతరం డంపింగ్ యార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై బండి సంజయ్ చాలా సేపు చర్చించారు. తొలుత రేపు హుజూరాబాద్‌లో బీజేపీ ముఖ్య నేతలతో జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి సమావేశమై ఉద్యమ కార్యాచరణ ప్రతిపాదనలపై చర్చించ నున్నారు. అనంతరం అదేరోజు హుజూరాబాద్‌లో నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఆ తరువాత జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేయాలని భావి స్తున్నారు.



## మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి

**గద్వాల, అక్షిత న్యూస్:** ఈరోజు గద్వాల పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో రైతులు మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలని ధర్నా చేయడంతో మద్దతు తెలిపిన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ. గద్వాల మార్కట్ యార్డ్ లో కొనుగోలు ప్రారంభంచారు కాని అక్కడ సరియైన “ కాంట' మరియు ధాన్యం కొలిచేందుకు లేబర్ సరియైన విధంగా లేనందు వల్ల కొను గోలు చాల మంద కోడిగా నడుస్తుంది. దీని వల్ల రైత్తులు వారం రోజల నుండి మార్కెట్లో రాత్రి, పగలు కాపాల కాయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అదేవిధంగా కొంతమంది బడా



బాబులు రేకమేండేషన్ తో వచ్చి వారియొక్క ధాన్యాని కాంట వేయించు కుంటున్నారు. చిన్న కారు రైతులకు మార్కెట్ లో ఎవరు పట్టిచ్చుకోవడం లేదని అన్నారు.. ఈ రెండు-మూడు రోజులో వర్షం వచ్చే అవకాశం ఉన్నందున రైతుల ధాన్యం తడుస్తుందని వెంటనే కొనుగోలు కేంద్రం లో కొనుగోలు పక్రియ వేగవంతం చేయాలని, మండలానికి ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఉంటే రైతులకు కొంత మేలు జరుగుతుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణకి వినతిపత్రం అందజేయడం జరిగింది..

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి రైతులు తదితరులు హాజరయ్యారు..

## అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం

**ఫైర్ స్టేషన్‌కు నూతన వాహనం ఏర్పాటుకు కృషి**

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**కోదాడ, అక్షిత ప్రతినిధి:** అగ్ని ప్రమాదాలను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని బాలాజీ నగర్ అగ్నిమాపక కార్యాలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న వారోత్సవాలు ముగింపు





సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడంలో అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు.కోదాడ ఫైర్ స్టేషన్‌కు త్వరలోనే సరికొత్త ఫైర్ ఇంజిన్ వాహనాన్ని మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే సిబ్బంది, బాలాజీ నగర్ ప్రజల కోసం కార్యాలయ ఆవరణలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,జిల్లా ఫైర్ ఆఫీసర్ వై కృష్ణారెడ్డి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డాక్టర్ బాబు, స్థానిక కౌన్సిలర్ రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్, చైతన్య నాయక్ మున్సిపల్ కమిషనర్ రమాదేవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పంజాల ఐలయ్యకు జీవిత సాఫల్య పురస్కారం

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం కు చెందిన కవి రచయిత విశ్రాంతి ఉపాధ్యాయుడు పంజాల ఐలయ్యకు జీవిత సాఫల్య పురస్కారం లభించింది. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మారెమ్మ గుడి సమీపంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో శ్రీ హేమ స్వచ్ఛంద సంస్థ పదో వార్షికోత్సవం సందర్భంగా అవార్డుల ప్రధాన ఉత్సవం జరిగింది. విద్యారంగం సాహితీ సేవారంగంలో ప్రతిభను కనపర్చినందుగాను ఈ



పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డాక్టర్ చలమల హైమావతి అధ్యక్షత వహించగా బీసీ జేఏసీ నాయకులు పాల్వంచ రామారావు న్యాయ సలహాదారు లాయర్ పద్మావతి కల్లపు సతీష్ కుమార్ శ్రీరామ అచ్యుత్ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఐలయ్యకు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించి ఘనంగా సత్కరించారు.

## జేకేయం సోలార్ ఎనర్జీ కార్యాలయం ప్రారంభించిన తుమ్మల యుగంధర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం బైపాస్ రోడ్ లోని టీవీఎస్ షోరూం కు ఎదురుగా ఉన్న బిల్డింగ్ లోఆదివారం జేకేయం సోలార్ ఎనర్జీ కార్యాలయము మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖమ్మం ప్రజలకు సోలార్ విద్యుత్ అనేది ఒక అద్భుత అవకాశంగా భావించాలి.జేకేయం సోలార్ ఎనర్జీ స్థాపించిన మెర్సీ ఏంజెల్ జెకె మహేష్ కు అభినందనలు తెలియజేస్తూ ఈ సోలార్ పథకం ద్వారా మీరు 78,000 సబ్సిడీ ఉంది. కరెంట్ బిల్లు భారాన్ని తగ్గించి ఆదాయం పొందే విధంగా మిగులు విద్యుత్ ను ప్రభుత్వ సంస్థలకు అమ్ముకొని ఆదాయం పొందవచ్చు అని ఈ సందర్భంగా తెలియజేసారు.

జేకేయం సోలార్ ఎనర్జీ అధినేత మెర్సీ ఏంజెల్ జెకె మహేష్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లు భారం కాలుష్యం తగ్గించేలా పీఎం సూర్యఘర్ పథకంతో 3 కిలో వాట్ -10 కిలో వాట్ సోలార్ కి రూ.78,000/- వరకు సబ్సిడి పొంది కరెంటు బిల్లు భారాన్ని తగ్గించి ఆదా-ఆదాయం పొందే విధంగా మీ ఇంటిపై సోలర్ ఏర్పాటు చేసుకొనే వారికి సబ్సిడితోపాటు మిగులు విద్యుత్ ను ప్రభుత్వ సంస్థలకు అమ్ముకొని ఆదాయం పొందే అవకాశం ఉందని






పేర్కొన్నారు. అనంతరం సోలార్ ఉపయోగాలు వివరిస్తూ ప్రతి నెల 360-750 యూనిట్స్ జనరేట్ కి అవకాశం.

ప్రతి నెల మీరు చెల్లించే విద్యుత్ బిల్లుకు బదులుగా 5-10సం॥లు ఈజీ ఈఎంఐ చెల్లించకుంటే 20-25 సం॥ల వరకు ఉచితంగా విద్యుత్ వాడుతూ మిగిలిన విద్యుత్ను ప్రభుత్వానికి ఇచ్చి ఆదాయం పొందవచ్చు.

ఈ సోలార్ యూనిట్ కు 25 సం॥ల వారంటీ మరియు 5 సం॥ల ఉచిత సర్వీస్ ఉంటుంది.

మీవద్ద 0 డౌన్ పేమెంట్, 0 సర్వీస్ చార్జి, 0 సైట్ విసిట్ చార్జి 0 అప్లికేషన్ చార్జి మరియు మీ వద్ద నుండి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఈజీ ఈఎంఐతో ఇన్స్టాలేషన్ చేస్తాము. ఉచిత సర్వీస్ అందిస్తాము.విద్యుత్ ఖర్చులు తగ్గించి గ్రీన్ పవర్ సాధించేందుకు ఇది ఒక మార్గం. మొదటి 100 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి అదనంగా రు.10,000/- వరకు డిస్కౌంట్ ఇవ్వబడును.మీ గృహ మరియు వ్యవసాయ అవసరాలకు సోలార్ ఫెన్సింగ్ లైట్, పొలాల బోర్ మరియు పంపుసెట్ లకు పరిశ్రమలకు సోలార్ ఫిట్టింగ్ చేయబడును అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ చైర్మన్ యర్లగడ్డ హనుమంతరావు, డివిజన్ కార్పరేటర్ రాపర్తి శరత్ అశ్రీఫ్ విగ్నేష్ యుగంధర్ బద్రుల్ల నరాల నరేష్ మూర్తి కిరణ్ బాచి ఉదయ్ క్రాంతి ఓం ప్రకాష్ సుమన్ సందీప్ దినాకర్ అశోక్ ముజీబ్ స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో ప్రజారోగ్యం



- పాల కల్తిపై సర్వత్ర ఆందోళన
- మిల్క్ ఆక్ట్ ఉన్న పట్టించుకోని పశువర్ధక శాఖ అధికారులు
- ప్రజారోగ్యం ప్రమాదంలో పడిందని ప్రజల ఆందోళన

**కాజీపేట్, అక్షిత న్యూస్:** పాలు మంచి పోషక పదార్థం. అందుకే పసిపిల్లల నుంచి పండు ముసలి వరకు ఆరోగ్యపరంగా పాలకు ప్రాధాన్యత ఇస్తారు. నాణ్యత కలిగిన పాలను తీసుకోవడం ద్వారా అనారోగ్యాన్ని దూరం చేసుకోవచ్చని డాక్టర్లు చెబుతున్నారు.

మార్కెట్లో స్వచ్ఛమైన పాలు దొరకడమే గగనమవుతుంది. వ్యాపారమే పరమవధిగ చేసుకుని పాలను కల్తీ చేస్తూ మార్కెట్లో సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ప్రజల ప్రాణాలను కల్తీ పాలు హరిస్తోంది. ఇదివరకు పాలలో నీళ్లు మాత్రమే కలిపేవారు. అత్యాశకు పోయి నీళ్లతో పాటు రంగు,రుచి,చిక్కదనం కోసం యూరియా, ఫార్మలిన్, హైడ్రోజన్ పెరాక్సైడ్, డిటర్జెంట్ లాంటి ప్రమాదకర రసాయనాలు కలిపి పాలను కల్తీ చేస్తున్నారు తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రిలో కల్తీ పాలు తాగి పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటన సర్వత్ర ఆందోళన రేకెత్తిస్తోంది.


**తనిఖీలో పశువర్ధక శాఖ అధికారుల నిర్లక్ష్యం**

పాల ఉత్పత్తి, క్రయవిక్రయాలు, కల్తీ నాసిరకం అనే అంశాలు పశువర్ధక శాఖ అధికారులకు సంబంధం లేనట్లుగా మౌనం పాటిస్తున్నారు. పశు వైద్యం, పశు సంతాంతి పెంపు, పథకాల



అమలు వరకే తమ పని అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలో కనీసం ఎన్ని లక్షల పాల ఉత్పత్తి జరుగుతుంది. అందులో ప్రైవేట్ డైరీలు ఎన్ని పాలను సేకరిస్తున్నాయి. బయట వ్యాపారులు ఎన్ని లీటర్లు అమ్ముతున్నారు. ఇతరత్ర రూపంలో సాగిస్తున్న అమ్మకాల వివరాలు చెప్పడానికి కూడా నిరాకరిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు పాల కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి. జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడితే తప్ప స్వచ్ఛమైన పాలు ప్రజలకు అందవు. మార్కెట్లో పాలు మాత్రమే కల్తీ అవుతున్నాయని ప్రచారం జరుగుతుంది.

వాస్తవానికి పాలతో తయారయ్యే పెరుగు, మజ్జిగ, పాలపొడి వెన్న,నెయ్యి,స్వీట్లు,ఐస్ క్రీమ్,పన్నీరు,బేకరీ ఉత్పత్తులు కూడా కల్తీ అయినట్లేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



**మిల్క్ ఆక్ట్ ఏం చెబుతుందంటే....**

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కల్తీ పాలను అరికట్టాలనే ఉద్దేశంతో 2023లో అప్పటి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాల రక్షిత ప్రమాణాల అమలు చట్టం ( మిల్క్ యాక్ట్)ను తెచ్చింది. ప్రభుత్వ,ప్రైవేటు డైరీలు,ఇతరత్రా పాల సేకరణ, అమ్మకాలు సాగించే దుకాణాలు పాల నాణ్యతను తెలుసుకునే అధికారము పశువర్ధక శాఖ అధికారులకు అప్పగించారు.

# ప్రజావాణి ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ హరిత**

**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో:** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం అర్జిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు.

జైనూర్ మండలం ధభోలి గ్రామానికి చెందిన మోస్రం మారు బాయి తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి గురించి ధరఖాస్తు. పెంచికల పేట మండలం పోర్మేటి సర్దారోజి తమ గ్రామానికి ఇంటర్నెట్ సేవలు అందే విదంగా చర్యలు తీసుకొనుట గురించి. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన పుస్తం పూజిత ఇందిరమ్మ ఇళ్ళ లిస్టు మూడు లో వున్నా పేరును, లిస్టు ఒకటి కు మార్చుట గురించి ధరఖాస్తు. లింగాపూర్ మండలం కొత్తపల్లి



గ్రామానికి చెందిన రాథోడ్ కృష్ణ తనకు చెందిన లావుని పట్టా భూమిలో వ్యవసాయం చేయుటకు బోర్ వెల్ మరియు విద్యుత్తు సౌకర్యం కల్పించుట గురించి ధరఖాస్తు. దహేగాం మండలం చౌక లగ్గాం గ్రామానికి చెందిన మానేపెల్లి అమృత తనకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళ మంజూరి ప్రోసిడింగ్ గురించి ధరఖాస్తు. బెజ్జూర్ మండలం సలుగుపల్లి గ్రామానికి చెందిన దుర్గం కౌసల్య తనకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి గురించి ధరఖాస్తు. వాంకిడి మండలం చౌపన్ గూడ గ్రామానికి చెందిన అత్రం అన్నిగ తమ గ్రామములో



గల విద్యుత్తు జంపర్ ప్రజలకు అసౌకర్యంగా ఉన్నందున సరి చేయుట గురించి ధరఖాస్తు. చింతల మానేపల్లి మండలం రణ వెల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులు తమ గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలకు అదనపు తరగతి గదులు మంజూరి గురించి ధరఖాస్తు. ఈ ప్రజావాణిలో అధికారులు, ధరఖాస్తు దారులు పాల్గొన్నారు.

## ఘనంగా జగజ్యోతి మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** కరీంనగర్ లో జగజ్యోతి మహాత్మా బసవేశ్వర 893 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం సుభాష్ నగర్‌లో వీరశైవ లింగాయత్ ఆద్వర్యంలో జరిగిన జయంతి వేడుకలకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బసవేశ్వర విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం వీరశైవ మహా సభలో బసవేశ్వర సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కుల రహిత, సమసమాజ



స్థాపన కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త బసవేశ్వరుడు అని కొనియాడారు. ఆయన అందించిన 'కాయకమే కైలాసం' అనే సిద్ధాంతం నేటికీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం బసవన్న చేసిన పోరాటం మరువలేమన్నారు. బసవన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.కులమతాలకు అతీతంగా మానవత్వాన్ని చాటిన మహనీయుడు బసవేశ్వరుడు. ఆయన మార్గంలో నడవడం మనందరి బాధ్యత అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరశైవ, లింగాయత్



సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

### టిడిపితోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం

### టిడిపి సీనియర్ నాయకులు గుళ్ళ పల్లి సురేష్

**కోదాడ, అక్షిత ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం కోదాడ పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ఐటీ రంగానికి చంద్రబాబు చేసిన సేవలను కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. చంద్రబాబు నాయ



కత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లు నర్సయ్య, గుళ్ళపల్లి సురేష్, కొత్త బ్రహ్మయ్య, కోదాటి గురవయ్య, పిట్టల శోభన్ బాబు,ఏటుకూరు సురేష్, కోదాడ రేవంత్ రెడ్డి, కొత్త నరేష్ రెడ్డి, వనపర్తి నాగేశ్వరరావు, మైకు నాగులు, హరినాథ్, బండారు అనిల్,అమర్నాథ్, కనగాలవీరబాబు, కనగాల రవి, బత్తిన రవీందర్, థామస్, శివ, జవ్వజి, నరేష్, ప్రవీణ్, మురళి,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## గొప్ప సంఘసంస్కర్త బసవేశ్వరుడు

### - కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** వందల ఏళ్ల కిందటే కుల, లింగ, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడి.. తన బోధనలతో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసిన మహనీయుడు, గొప్ప సంఘసంస్కర్త బసవేశ్వరుడని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో



బసవేశ్వరుడి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ సహా ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ బసవేశ్వరుడు చెప్పినట్లు

విద్య ను నమ్ముకుని మనమంతా ముందుకు సాగాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, ఉన్నత అధికారులు, వీరశైవ లింగాయత్ ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు న్యాలమడుగు శంకరయ్య, 9వ డివిజన్ కార్పొరేటర్ పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య, లుక్క రాజేశం గాజుల స్వప్న కరుణాకర్ అంజయ్య ఆంజనేయులు, బాకం సంతోష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ జ్ఞాపకార్థంగా గ్రామస్తులకు మజ్జిగ పంపిణీ

### - ఆటో యూనియన్ సర్పంచ్ పగిడిమాని రవి

**గరిడేపల్లి, అక్షిత ప్రతినిధి:** గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో ఎస్ వి స్వచ్ఛంద సేవా ఆధ్వర్యంలో పగిడిమాని సౌభాగ్యం. విజయ్ కుమార్ జ్ఞాపకార్థం వేసవికాలం సందర్భంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొనుగోడు గ్రామ సర్పంచ్ కటకం వేణు హాజరై రిబ్బన్ కటింగ్ చేసి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ తల్లి మరియు తమ్ముని జ్ఞాపకార్థంగా మజ్జిగ కార్యక్రమాన్ని తలపెట్టిన పగిడిమాని రవికి కృతజ్ఞతలు తెలిపారు. మజ్జిగ ఏర్పాటు వల్ల ప్రయాణికులు కూలీలు వృద్ధులు గ్రామస్తులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు మజ్జిగ తీసుకోవడం వలన వేడిమి కారణంగా డిహైడ్రేషన్ సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు ఈ





కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు నందిపాటి నరేష్ లంకపల్లి రమేష్ చిలకాపిచ్చయ్య సుందరి శ్రీను సోమయ్య మహేష్ మనోజ్ నాగరాజ్ కిరణ్ వాసు విజయ్ ప్రమీల ఐశ్వర్య మరియమ్మ అంజమ్మ పాల్గొన్నారు

## కొత్తగూడలో స్కైలాబన్ షాప్ ప్రారంభోత్సవం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొత్తగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన "స్కై లాబన్" షాప్ ను కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి



కల్పించాలని స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పదిమంది యువతకు ఉపాధి కల్పించినందుకు నిర్వాహకులను అభినందించారు. యాజమానులు అస్లాం ఖాన్, అక్రమ్ ఖాన్ వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తు వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని కోరుకున్నారు.

## గౌలి దొడ్డి, కేశవనగర్ సమస్యల పరిష్కారానికి

# ప్రజావాణిలో వినతి పత్రం అందజేత

**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:** నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి కేశవ్ నగర్‌లో నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రాంతీయ సమస్యలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు (కరెంట్ పోల్స్) లేకపోవడం ఒక ప్రధాన సమస్యగా గుర్తించబడింది. ఈ కారణంగా రాత్రి వేళల్లో వీధుల్లో సరైన వెలుతురు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూ, మహిళలు, వృద్ధులు మరియు చిన్నారులు భద్రతాపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నట్లు నివాసితులు వివరించారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతూ ఈరోజు జీహెచ్ఎంసీ ప్రజావాణి కార్యక్రమానికి హాజరై డిప్యూటీ కమిషనర్, డివిజనల్ ఇంజినీర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సమస్య తీవ్రతను వివరంగా తెలియజేసి, సంబంధిత అధికారుల ద్వారా తక్షణమే చర్యలు తీసుకుని అవసరమైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ సమస్యను ప్రాధాన్యంగా తీసుకోవాలని కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించి, సంబంధిత విభాగంతో చర్చించి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు



చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే అవసరమైన సాంకేతిక పరిశీలనలు నిర్వహించి తగిన విధంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్గుపల్లి పరమేష్, రవి కుమార్, అరుణ్, సైనాథ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## మాతృభూమి సేవ, సమాజ సేవకోసం వందేళ్లుగా ఆర్ఎస్ఎస్

### ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ జి

**కరీంనగర్ అక్షిత బ్యూరో**

మాతృభూమి సేవ కోసం, సమాజ సేవ కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లుగా పనిచేస్తుందని ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముక్ సామల కిరణ్ జి అన్నారు. తిమ్మాపూర్ ఉపమండలం శ్రీ అనంతపద్మనాభ స్వామి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య వక్తక హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లుగా దేశాహితం కోసం, హిందూ ధర్మ , సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసం పనిచేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ విభాగాలు సైతం అదే లక్ష్యంతో ఆయా రంగాలలో రాణిస్తున్నాయన్నారు. సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆర్ఎస్ఎస్ పిలుపునిచ్చిన మేరకు హిందూ సమ్మేళనాలు దేశవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్ నేడు శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పంచ పరివర్తన్ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. ముఖ్యంగా సామాజిక సమరత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ ఆచరణ , పౌర బాధ్యత నియమాలు అనే ఐదు అంశాల ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం హిందూ సమ్మేళనాలు హిందూ సమాజం ఐక్యతతో కొనసాగాలనే ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా సమాజంలో కులాల పేరుతో పెరుగుతున్న విభజన తో హిందువులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని , హిందూ సమాజం ఐక్యంగా ఉన్నప్పుడే దేశం , ధర్మం సుస్థిరంగా ఉంటుందన్నారు. ఐకమత్యత లేని కారణంగా నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. హిందువులు ఐక్యంగా, సంఘటితశక్తిగా మారాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. హిందూ ధర్మం ఎంతో గొప్పదని,. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరు దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. ప్రాంత సేవికా సమితి శారీరక్ ప్రముక్ లెక్కల రమాదేవి , జిట్స్ వేద పాఠశాల ప్రధాన చార్యులు కళకుట్ల వరప్రసాద్ఆచార్యులుమాట్లాడుతూ హిందూ






ధర్మం ఎంతో పురాతనమైనదని, హిందూ ధర్మం విశిష్టమైన చరిత్ర కలిగి ఉందన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. సనాత ధర్మ పరిరక్షణ మనందరికీ శ్రీరామరక్ష లాంటిదన్నారు. ఆడపిల్లలను లవ్ జిహాద్ భారీ నుండి రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువత చెడు మార్గాలను అనుసరించకుండా, సన్మార్గం వైపు పయనించడానికి ఆలోచించాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత జీవితాన్ని అలవర్చుకోవాలని, ధార్మిక, ఆధ్యాత్మిక మార్గాల వైపు మనసును మళ్లించుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. ధర్మాన్ని రక్షించినప్పుడే ఆ ధర్మం కూడా మనల్ని రక్షిస్తుందని తెలిపారు.

శ్రీ అనంత పద్మనాభ స్వామి హిందూసమ్మేళనం కమిటీ బాధ్యులు , ఆర్ఎస్ఎస్ పెద్దలు కిషన్ జి, సామాజిక సమరత తెలంగాణ ప్రాంత కార్యదర్శి పూల్లూరి రామారావు, తిమ్మాపూర్ ఖండ కార్యవాహ ఆవుల కుమార్, తిమ్మాపూర్ ఉప మండల ప్రముఖ్ కన్నం సాయి, తిమ్మాపూర్ ఉప మండలంలోని 8 గ్రామాల హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆకాంక్ష మేరకే పనిచేస్తాం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### జూన్ 2 నుండి రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి భీమా

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారం

### రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ

### 108 మంది లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:**

మహబూబ్ నగర్ నగరానికి చెందిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని 108 మంది లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజల ఆకాంక్షల మేరకే తాము పనిచేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ, రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు ముఖ్యమైనవని పేర్కొన్నారు. అదేవిధంగా రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా 99 రోజుల కార్యక్రమం నిర్వహిస్తూ, ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను స్వీకరించి పరిష్కరిస్తున్నామని తెలిపారు. జూన్ 2వ తేదీ నుంచి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ భీమా కల్పించే కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం ప్రారంభించనున్నదని వెల్లడించారు. ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని, ప్రతి గ్రామంలో నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే లక్షలాది







మందికి ఇళ్లు మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని, సుమారు 3,64,000 ఇళ్ల నిర్మాణం ప్రారంభమైనవని తెలిపారు. త్వరలోనే ప్రభుత్వం మరో 4,50,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నదని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వర్గానికి ఉపయోగపడే విధంగా పథకాలను అమలు చేస్తోందని, అందువల్ల ప్రజలందరూ ఈ ప్రభుత్వాన్ని ఆదరించి భవిష్యత్తులో కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ ఇంచార్జీ సిజే బెనహర్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవేజ్, ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, నగరపాలక సంస్థ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ రైతు సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా మల్లు నాగార్జున రెడ్డి, కార్యదర్శిగా కందాల శంకర్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రైతు సంఘం మూడవ జిల్లా మహాసభలు ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలోని విఎన్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరగగా,ఈ మహాసభలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.16 మందితో ఆఫీస్ బేరర్స్,27 మందితో జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా మల్లు నాగార్జున రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శిగా కందాల శంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పారేపల్లి శేఖర్ రావు,కొలిశెట్టి యాదగిరిరావు,పల్లె వెంకట్ రెడ్డి,దేవరం వెంకటరెడ్డి, షేక్ సైదా,దేవి రెడ్డి స్టాలిన్ రెడ్డి జిల్లా సహాయ కార్యదర్శిగా దండ వెంకటరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వర రావు,మందడి రాశీరెడ్డి,పల్లా సుదర్శన్, గుమ్మడవెల్లి ఉప్పలయ్య, బెల్లంకొండ సత్యనారాయణ, కోశాధికారిగా కొప్పుల రజిత ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రైతాంగాన్ని సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రైతాంగానికి మద్దతు ధర కోసం అలుపెరుగని ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఎన్నికైన నూతన కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## కొమురవెల్లిలో ఘనంగా మహాత్మా బసవేశ్వర్ జయంతి వేడుకలు

**కొమురవెల్లి, అక్షిత న్యూస్:** శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో మహాత్మా బసవేశ్వర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిత్య పరాశ్రీ స్వామి వారు పాల్గొని బసవేశ్వర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా లింగబలిజ సమాజం అధ్యక్షులు మహాదేవుని



శ్రీనివాస్,మాజీ సర్పంచ్ పడిగన్న గారి మల్లేశం, ఆలయ అధికారులు,పలువురు ప్రజాప్రతినిధులు,వీరశైవ లింగ బలిజ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు మరియు యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ, మహాత్మా బసవేశ్వర్ సమాజంలో సమానత్వం,సామాజిక న్యాయం, సత్యం, సేవాభావం వంటి ఉన్నతమైన విలువలను స్థాపించిన మహనీయుడని కొనియాడారు. ఆయన చూపించిన మార్గం నేటి సమాజానికి ఎంతో అవసరమని, కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

యువత బసవేశ్వర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని, వారి సందేశాలను ప్రతి ఇంటికి చేర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అలాగే ప్రజల మధ్య ఐక్యత,సోదరభావం పెంపొందించడం ద్వారా సమాజం మరింత బలపడుతుందని తెలిపారు.

## సెక్రటేరియట్ ముట్టడి విజయవంతం చేసిన తెలంగాణ ఉద్యమకారులకు కృతజ్ఞతలు

### -తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్డ్) సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కేవి కృష్ణారావు

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్డ్) సంఘం పిలుపు మేరకు ఖమ్మం జిల్లా నుండి వెళ్లి సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఉద్యమకారునికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కేవి కృష్ణారావు ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య తెలిపారు .

### కల్వకుంట్ల కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు

సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లిన తెలంగాణ ఉద్యమకారును హైదరాబాదులో పోలీసులు అరెస్టు చేసి మెహిదీపట్నం పోలీస్ స్టేషన్‌లో ఉంచారని తెలుసుకొని పరా మర్శించడనికి వచ్చిన కల్వకుంట్ల కవిత కు తెలంగాణ ఉద్యమకారుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల



సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కేవి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజా ప్రతినిధులను అడుగు అడుగున నిలదీయావలసి వస్తుందని హెచ్చరించారు. ముందు ముందు ఇలాగే ఉద్యమకారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బచ్చల పద్మాచారి నెలవెల్లి వెంకటేశ్వరావు భుక్య శ్రీనివాస్ నాయక్ గొట్టిపర్తి శ్రీనివాస్ మల్లెబోయిన వెంకయ్య బొమ్మ పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడవాలి

### - జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** బసవేశ్వర జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్‌లో ఉన్న బసవేశ్వరుని విగ్రహానికి సోమవారం జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు బసవేశ్వరుని జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో జీవించిన మహానుభావుడని , సమానత్వం, మానవత్వం, నీతి, ధర్మాలకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా సమాజాన్ని ఒక కుటుంబంలా చూడాలనే ఆయన ఆలోచనలు నేటికీ ఎంతో అనుసరణీయమని ఆమె అన్నారు.

బసవేశ్వరుడు చూపిన మార్గంలో మనం అందరం కలిసి నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు,



పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY
General నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జనరల్

# నాలుగు చక్రాల వాహనాలకు అందుబాటులోకి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఖమ్మం నుండి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే (ప్యాకేజీ –2) సోమవారం రోజు నుండి నాలుగు చక్రాల వాహనాలకు అందుబాటులోకి వచ్చింది. వైరా మండలం లోని సోమవరం గ్రామం లోని ఎగ్జిట్ పాయింట్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని దేవరపల్లి వరకు సకల సౌకర్యాలతో నిర్మించిన ఈ రహదారిని అధికారులు ప్రారంభించారు. సోమవారం రోజు నుండి టోల్ వసూళ్లు మొదలయ్యాయి. కాగా ఈ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే పైన ద్విచక్ర వాహనాలు, ఆటోలకు అనుమతి లేదని అధికారులు తెలిపారు.




# మెట్లకు ట్రైనింగ్ క్యాంపు నిర్వహించి ఉపాధి హామీ చట్టం పటిష్టంగా అమలు చేయాలి

**- కంబాలపల్లి ఆనంద్**

**పెద్ద అడిశర్లపల్లి, అక్షిత ప్రతినిధి:** రెండుసార్లు ఫోటోలు అప్లోడ్ చేసే విధానాన్ని రద్దుచేసి మేట్లకు ట్రైనింగ్ క్యాంపు నిర్వహించి ఉపాధి హామీ చట్టం ప్రతిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పెద్ద అడిశర్లపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కి వినతి పత్రం అందిస్తూ ఈ సందర్భంగా కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ ఆన్లైన్ పేమెంట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలో తీసుకొని కొత్త చట్టం ద్వారా కూలీలను పనికి దూరం చేయటానికి రెండు సార్లు ఫోటోలు అప్లోడ్ విధానం తీసుకువచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పటిష్టంగా అమలు జరగాలంటే



మెట్ల వస్తున్న తీసుకొని ప్రతి సంవత్సరం ట్రైనింగ్ క్యాంపు నిర్వహించి మేట్లకు పారితోషకం ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్ పర్మిట్ చేయాలని పేదల సాగు భూముల అభివృద్ధికి పనులు చేపట్టి కేంద్ర బడ్జెట్లో కనీసం రూ 2.64 లక్షల కోట్ల కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య పావురాల గట్టు వార్డ్ మెంబర్ మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి వార్డు కౌన్సిలర్ కృషి

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:** చేర్యాల మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజు సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని స్థానిక వార్డు కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం వార్డులోని మురుగునీటి కాలువలను మున్సిపల్ చైర్ పర్సన్ ముస్త్యాల అరుణ తో కలిసి క్షేత్రస్థాయి పరిశీలించారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ మురుగు నీటి కాలువ నిర్మాణంతో పాటు వార్డులో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రంలో కౌన్సిలర్లు వెలగల దుర్గయ్య, వీరబత్తిని సదానందం, మహమ్మద్ ఎజాజ్ అహ్మద్, మహమ్మద్ షరీఫా ఖాజా అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి పట్టణంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు


**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వినుకొండ రమేష్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులు



కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకుడు పుట్టినరోజు సందర్భంగా ఒకరినొ కరు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ మరియు మండల తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా, సోమవారం చేర్యాల పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఒగ్గురాజు ఆధ్వర్యంలో టిడిపి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం చేసినారు. ఈ సందర్భంగా నాయకులు ఒగ్గురాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ కు మూల స్తంభం లాంటి హైదరాబాదును ప్రపంచ పటంలో నిలిపిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని, తెలంగాణ లోని ప్రజలకు ఎన్నో అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. నిరంతరం శ్రామికుడిలా పనిచేయడం వల్లే ఆయనకు ప్రపంచంలోనే అభివృద్ధి ప్రదాత అనే పేరు వచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీని బలోపేతం కై అందరం సంకల్పంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏల శ్రీనివాస్, పాము శివలింగం, మేరు గోజు మోహన్, ఎండి ఇక్బాల్, నంగి శ్రీరాములు, కరక చంద్ర రెడ్డి, మరియు వాసం బిక్షపతి, ఎల నవీన్, ఎల సాయి, ఆకుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి

**రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**వలిగొండ/ అక్షిత న్యూస్:**

వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకుని మద్దతు ధర పొందాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.వలిగొండ మండలంలోని పహిల్వాన్‌పురం, మాందాపురం, నాతాళ్ళగూడెం, అక్కంపల్లి, లింగరాజుపల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునే విధంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.గత సంవత్సరంలో సుమారు 3 లక్షల 77 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు, ఈ సంవత్సరం సుమారు 4 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకున్నామని తెలిపారు. రైతులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు వడ్లపై క్వింటాల్‌కు 500 బోనస్



అందిస్తున్నామని వెల్లడించారు. ఈ చర్య రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుందని అన్నారు.కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, మాయిశ్చర్ మీటర్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, ధాన్యం తేమ శాతం పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. రైతులు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేసి, చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా కేంద్రాల వద్ద తాగునీరు, ఇతర కనీస సదుపాయాలు కల్పించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు.



రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, టి సి ఎస్ ఓ రోజా రాణి, ఎంపీడీవో జలంధర్ రెడ్డి తాహసిల్దార్ దశరథ, మార్కెట్ చైర్మన్ భీమా నాయక్,వ్యవసాయ మండలాధికారి అంజనీ దేవి, ఏపిఎం అంజయ్య మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఐకేపీ ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

**ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**వరంగల్, అక్షిత బ్యూరో:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాదు నుండి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా పూర్తయిందని, తెలంగాణలో కూడా అదే స్థాయిలో పురోగతి సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈఆర్ఓలు, ఏఈఆర్వోలు తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓలు), సూపర్వైజర్లకు స్పష్టమైన దిశానిర్దేశం అందిస్తూ క్షేత్రస్థాయిలో పనులను క్రమబద్ధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.

బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకంపై ఇప్పటికే ఆయా పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినందున, వారి సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బిఎల్ఓలతో సమన్వయం పెంచుకుని మ్యాపింగ్ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకు ముందుకు రావడం ద్వారా మిగిలిన ప్రాంతాల్లో పనులను వేగంగా పూర్తి చేయవచ్చని




తెలిపారు.

ఈ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రెవెన్యు అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విడియో కాన్ఫరెన్స్‌లో సూచించిన సూచనలు పాటిస్తూ 10 రోజుల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ పూర్తి చేస్తామన్నారు.

ఈ వీడియో సమావేశంలో వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ,ఉమారాణి, సంబంధిత మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో భవాని ఎలక్ట్రికల్ స్కూటీ షోరూం ప్రారంభం

**పర్యావరణ హితం.. పొదుపుకు మార్గం: పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి**

**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** మండల కేంద్రంలోని వైఎస్సార్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన భవాని ఎలక్ట్రికల్ స్కూటీ షోరూం సోమవారం వైభవంగా ప్రారంభమైంది. ఈ షోరూంను నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు లావుడ్యా తిరుమల్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. పెరుగుతున్న పెట్రోల్ ధరల నేపథ్యంలో సామాన్యులకు ఎలక్ట్రికల్ వాహనాలు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ మైలేజీ ఇచ్చే





ఈ వాహనాల వల్ల ఆర్థికంగా పొదుపు చేయవచ్చని, కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ ఎలక్ట్రికల్ స్కూటర్ల వినియోగంపై మొగ్గు చూపాలని సూచించారు. అత్యాధునిక సాంకేతికతతో అందుబాటులోకి వచ్చిన ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, కొనిజెటి బిక్షపతి, పట్టణ అధ్యక్షుడు ఇదునూరి సాయికృష్ణ, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, ఏజీపీ బండి శివకుమార్, ఉపసర్పంచ్ సింగం శ్రావణి-ప్రశాంత్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు పాల్గొన్నారు. అలాగే మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, తాల్లూరి నర్సింహా స్వామి, నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి, రాగోతం రెడ్డి, కిషన్ రెడ్డి, పాపిరెడ్డి, గరికపాటి కృష్ణారావు, దుడిమెట్ల రాజు, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్, మహ్మద్ అన్వర్, తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు శిరీష, మౌనిక, యాట శ్రావణి, జెండా రవి తదితరులు పాల్గొన్నారు.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY




# కనీస వసతులు కల్పించాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణ పేదల కోసం డబల్ బెడ్ రూం ఇళ్ల సముదాయంలో కనీస సౌకర్యాలు కల్పించి త్వరగా ఇచ్చే విధంగా పనులు చేయాలని సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. సోమవారం సాయంత్రం స్థానిక సబ్ కలెక్టరేట్ లో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాగు, విద్యుత్, రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. డబల్ బెడ్




రూం ఇళ్లకు ఇదివరకు దరఖాస్తు చేసుకున్న అర్హులు, ప్రస్తుతం అర్హులైన లబ్దిదారులను సత్వరం గుర్తించాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా హౌసింగ్ అధికారి రాజ్ కుమార్, మునిసిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, తదితర అధికారులు పాల్గొన్నారు.



# రైతులకు మద్దతుగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గ్రామ సర్పంచ్ మునావత్ మంగమ్మ రతన్ సింగ్**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** అచ్చంపేట నియోజకవర్గంలోని దేవదారికుంట తాండ గ్రామపంచాయతీ సమీపంలో మార్కెట్ గోదాం దగ్గర మార్క్‌ఫెడ్ సహకారంతో, అచ్చంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూరైతులు తమ పంటను మధ్యవర్తుల వద్ద అమ్మకుండా, ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని సూచించారు. అలాగే రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. . ఈ కేంద్రం ద్వారా

రైతులకు సరైన ధర లభిస్తుంది, మధ్యవర్తుల ప్రభావం తగ్గుతుంది

పంట విక్రయం సులభతరం అవుతుంది, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సిబ్బంది, గ్రామ నాయకులు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

**-ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి..**

**భద్రాచలం (అక్షిత ప్రతినిధి):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాదు నుండి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ పీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా పూర్తయిందని, తెలంగాణలో



కూడా అదే స్థాయిలో పురోగతి సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈఆర్ఓలు, ఏఈఆర్వోలు తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓలు), సూపర్వైజర్లకు స్పష్టమైన దిశానిర్దేశం అందిస్తూ క్షేత్రస్థాయిలో పనులను క్రమబద్ధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.

బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకంపై ఇప్పటికే ఆయా పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినందున, వారి సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బిఎల్ఓలతో సమన్వయం పెంచుకుని మ్యాపింగ్ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకు ముందుకు రావడం ద్వారా మిగిలిన ప్రాంతాల్లో పనులను వేగంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌ను దమ్మపేట తాసిల్దార్ కార్యాలయం నుండి ఐటీడీఏ పీవో, తాసిల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మంచినీరు -మహాదానం

**సత్తుపల్లి పట్టణంలో చలివేంద్రం ప్రారంభం**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ఎండలు మూలంగా ప్రయాణికులు మంచినీళ్ల కోసం ఇబ్బంది పడకుండా సత్తుపల్లి పట్టణంలోని ఏఐటియుసి ఆధ్వర్యంలో సిద్ధారం రోడ్ ఆటో స్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రముఖ వ్యాపారవేత్త పత్తివిశ్వేశ్వరరావు ఆర్థిక సహకారంతో చలివేంద్రాన్ని సోమవారం రోజు ప్రారంభించు కున్నారు. ఈ కార్య క్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, సత్తుపల్లి మార్కెట్



కమిటీ సభ్యులు వినుకొండ కృష్ణ ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రజలకు వారి చేతుల మీదుగా పానకం. మంచినీరు. అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్ధారం రోడ్డు ఆటో ఓనర్ కం వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిహెచ్ కాశి రావు, రాంబాబు, కోటయ్య వెంకట్, హరిబాబు, అర్జున్ రావు,రాము,పుల్లయ్య, సకుర్తి వెంకటేశ్వర్లు,పరసావెంకన్న, సత్తుపల్లిమండలకార్యదర్శితెలగారపు రామారావు తదితరులు పాల్గొన్నారు.


# సత్తుపల్లిలో అక్రమ ఇసుక దందా
# అధికారుల నిఘా లోపం

- కళ్లెదుటే సాగుతున్న ఇసుక మాఫియా ఆటలు
- చోద్యం చూస్తున్న అధికారులు.
- సామాన్యులకు భారమైన ఇసుక ధరలు

కుదేలవుతున్న నిర్మాణ రంగం.

- బిల్డింగ్ మెటీరియల్స్ పేరుతో అక్రమ ఇసుక నిల్వల వ్యాపారం
- రాత్రిపూట టిప్పర్లలో యార్డులకు రహస్య ఇసుక రవాణా.
- పుట్టగొడుగుల్లా పెరుగుతున్న అక్రమ ఇసుక యార్డులు
- ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- సరసమైన ధరలకు ఇసుక అందించాలని ప్రజల విజ్ఞప్తి





**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక వ్యాపారం రోజురోజుకూ విస్తరిస్తూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది. ప్రభుత్వ నియంత్రణకు విరుద్ధంగా, ఇసుక మాఫియా బహిరంగంగానే తమ దందాను కొనసాగిస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నట్లుఆరోపణలువెల్లువెత్తుతున్నాయి.ప్రస్తుతం ట్రాక్టర్ ట్రక్కు ఇసుక ధర రూ.6500 వరకు చేరడంతో సామాన్య ప్రజలు ఇళ్ల నిర్మాణం చేసుకోవడం కష్టంగా మారింది. అధికారికంగా అందాల్సిన ఇసుక సరఫరా సక్రమంగా లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు.పట్టణం చుట్టుపక్కల ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా అక్రమ ఇసుక నిల్వల యార్డులు ఏర్పడటం గమనార్హం. ఇవి బిల్డింగ్ మెటీరియల్స్ పేరుతో నడుస్తున్నప్పటికీ, వాస్తవానికి అక్రమ ఇసుక నిల్వలు, విక్రయాలకు కేంద్రాలుగా మారాయి. ఈ యార్డుల ద్వారా భారీ స్థాయిలో ఇసుక నిల్వ చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్నారు.ఇంకా విచిత్రమేమంటే, ఆంధ్రా ప్రాంతం నుండి రహస్యంగా టిప్పర్లలో రాత్రి వేళల్లో ఇసుకను తరలించి సత్తుపల్లిలో డంపింగ్ చేస్తున్నట్లు సమాచారం. రాత్రి సమయంలో జరుగుతున్న ఈ అక్రమ రవాణా పై అధికారుల నిర్లక్ష్యం అనుమానాలకు తావిస్తోంది. ఇసుక మాఫియా పూర్తిస్థాయిలో తమ నెట్‌వర్క్‌ను విస్తరించుకుని ఎలాంటి అడ్డంకులు లేకుండా కార్యకలాపాలు కొనసాగిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇసుక మాఫియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అక్రమ యార్డులనుమూసివేయడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలనికోరుతున్నారు.ప్రభుత్వం కూడా ఈ సమస్యను సీరియస్‌గా తీసుకుని ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన ఇసుక అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ దందాకు చెక్ పెట్టి, పారదర్శకంగా ఇసుక సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయడం అత్యవసరమని అభిప్రాయపడుతున్నారు.

# గీత కార్మికునికి గాయాలు

**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్:**

భువనగిరి మండలం నందనం గ్రామానికి చెందిన గీతా కార్మికుడు మట్ట చిన్న బాలరాజు గౌడ్ వృత్తిరీత్యా ఉదయం తాటి చెట్టు ఎక్కి సగభాగం పోయిన తర్వాత ఎండ వేడికి కాళ్లకు చెమటలు వచ్చి కాళ్లు జారడం జరిగింది ప్రమాదవశాత్తు క్రిందపడి తీవ్ర గాయాల అవడం జరిగింది వెంటనే భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని సుప్రజ హాస్పిటల్కు తరలించడం జరిగింది గత సంవత్సరం నర కాలంలోనే నందనం గ్రామానికి చెందిన నలుగురు గీత కార్మికులు తాటి చెట్టు పై నుండి పడి వాళ్లు నమ్ముకున్న వృత్తిని మళ్లీ కొనసాగించే స్థితిలో లేకుండా శాశ్వతంగా వృత్తిని మానివేయడం జరిగింది వృత్తిని నమ్ముకున్న వారి కుటుంబ సభ్యుల జీవనాధారం కోల్పోయి తీవ్ర ఇబ్బందులలో కుటుంబాలు బ్రతకడం జరుగుతుంది ఒక్క ఊరిలోనే ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నాయంటే మండలాల్లో జిల్లాల్లో రాష్ట్రంలో గీతా కార్మికులు ఎంతమంది చనిపోతున్నారు ఎంతమంది వికలాంగులు అవుతున్నారు ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది భూమి నుండి చంద్రమండలానే చుట్టి మళ్లీ తిరిగి వచ్చే అంత శాస్త్ర పరిజ్ఞానం ఉన్న మన దేశంలో తాటి చెట్టు ఎక్కి కిందికి దిగే టెక్నాలజీ కనుక్కోకపోవడం చాలా బాధాకరం ఇప్పటికైనా మేధావులు ప్రభుత్వం ఆలోచించిగౌడ జాతి అంతరించి పోకుండా కాపాడాలని కోరారు అదేవిధంగా తాటి చెట్టు పైనుండి పడిన గీతా కార్మికుడు చనిపోతే 10 లక్షల



రూపాయల ఎక్స్గ్రేషియా మరియు గాయాలు వికలాంగులకు ఐదు లక్షల రూపాయలు ఒక నెల రోజుల్లో వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భువనగిరి గౌడ సంఘ మండల అధ్యక్షు డునాగేల్లి సత్యనారాయణ గౌడ్ ప్రభుత్వానికి కోరడం జరుగుతుంది

# మిరుదొడ్డిలో ఘనంగా బసవేశ్వర 893వ జయంతి వేడుకలు

**-మండల అధ్యక్షుడు పూడూరి శ్రీనివాస్,**

**ప్రధాన కార్యదర్శి పూడూరి రాజు**

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:** కులమతాలకు అతీతంగా అన్నింటికీ ప్రాధాన్యమిచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మా భగవాన్ శ్రీ బసవేశ్వర 893 వ, జయంతి ఉత్సవాలను సోమవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ మండల అధ్యక్షుడు పూడూరి శ్రీనివాస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి. అనంతరం అధ్యక్షుడు పూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ... శ్రీ విశ్వగురు మహాత్మ బసవేశ్వర చిత్రపటానికి పూళమాళలు వేసి పుష్పాంజలి ఘటించి భక్తి శ్రద్ధలతో కార్యక్రమం నిర్వహించారు. సమాజములో ఏర్పడిన వర్గ, వర్ణ, జాతి, కుల, మత భేదాలు, అఛూటితనం, మూఢాచారాలతో భ్రష్టపడుతున్న కాలంలో కర్ణాటక రాష్ట్రంలోని బాగేవాడి గ్రామంలో జన్మించిన బసవేశ్వరులు, ఈ దుష్ప్రవర్తనలను అరికట్టాలని సంకల్పించి జాతవేద మునీశ్వరుల వద్ద లింగదీక్షను స్వీకరించారు. మానవులందరూ సమానమని, స్త్రీ-పురుష భేదాలు ఉండకూడదని బోధిస్తూ అందరికీ లింగధారణను ప్రసారం చేశారు. బిజ్జలరాజు ఆస్థానంలో ప్రధాన మంత్రిగా పనిచేసి సమానత్వాన్ని స్థాపించుటకై "అనుభవ




మంటపం"ను ఏర్పరచి, వచన సాహితీ రూపంలో వేదాధార్మిక భావజాలాన్ని సులభంగా అందరికీ అర్థమయ్యేలా ప్రచారం చేశారు. వారి ప్రభావంతో మూడు లక్షల మందికి పైగా లింగదీక్షను స్వీకరించినట్లు చరిత్ర చెబుతుంది. "కాయ కమే కైలాసాం మహోపదేశాన్ని స్మరించుకుంటూ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో వీరశైవలింగాయత్ లింగబలిజ మండల అధ్యక్షుడు పూడూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రాజమౌళి, ప్రదాన కార్యదర్శి పూడూరి రాజు, పూడూరి వీరేశం, పూడూరి కృష్ణ, పూడూరి మహేష్, పూడూరి నవీన్, బీఆర్ఎస్ నాయకులు తుమ్మల బాల్ రాజు,కాంగ్రెస్ నాయకులు ఎండి జాహింగీర్,తదితరులు పాల్గొన్నారు.

# బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం

**- సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**

**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** పెరుగుతున్న ఎండల దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్ ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఉండాలనే సంకల్పంతో ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎండకాలంలో దాహంతో ఉన్న వారికి మంచినీరు అందించడం గొప్ప సేవా కార్యక్రమమని కొనియాడారు. పేద ప్రజలు, కూలీలు, రైతులు మరియు విద్యార్థులు వడదెబ్బకు గురికాకుండా ఈ చలివేంద్రం ఆసరాగా నిలుస్తుందని, సామాన్యుల కష్టాలను గుర్తించి దీనిని ఏర్పాటు చేసిన పంచాయతీ పాలకవర్గాన్ని వారు అభినందించారు. సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ.. వేసవి కాలం ముగిసే వరకు ఈ మంచినీటి సేవలు నిరంతరాయంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, పంచాయతీ కార్యదర్శి దయ్యాల



సదానందం, ఏజీపీ బండి శివకుమార్, ఉపసర్పంచ్ సింగం శ్రావణి-ప్రశాంత్ పాల్గొన్నారు. అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, కొనిజెటి బిక్షపతి, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, జిల్లా నాయకులు రాచకొండ రఘు, చల్లా శ్రీపాల్ రెడ్డి, రావుల మహిపాల్ రెడ్డి, తాల్లూరి నర్సింహా స్వామి హాజరయ్యారు.

**పాల్గొన్న సభ్యులు:** జిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యులు దుడిమెట్ల రాజు, చల్లా రాగోతం రెడ్డి, గరికపాటి కృష్ణారావు, మూసినా శ్రీనివాస్, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్, మహ్మద్ అన్వర్, రావుల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. వార్డు సభ్యులు రామరాపు శిరీష-రాము, చల్ల విష్ణు రెడ్డి, ముద్రబోయిన శ్రీకాంత్, దేవానబోయిన విజేందర్, కందిక ఉమా వెంకన్న, జెండా రవి, మౌటం మౌనిక-కృష్ణంరాజు, యాట శ్రావణి-వినీత్, కొత్తకొండ గణేష్, చల్లా కిషన్ రెడ్డి, ఇదునూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలి

**- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**కోదాడ, అక్షిత ప్రతినిధి:** చిలుకూరు, మండల కేంద్రం లో నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు అనుబంధంగా రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య శాఖను ఏర్పాటు చేశారు. సోమవారం శాఖను స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిలుకూరు మండల కేంద్రంలో శాఖను ఏర్పాటు చేయడం వల్ల ఈ బ్యాంకు ద్వారా ఈ ప్రాంత రైతులకు ప్రయోజనం కలగడంతో పాటు లాభం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ బ్యాంకు ద్వారా లభించే రుణాలు ఇతర ఆర్థిక సేవలు నేరుగా రైతులకు చేరడం వల్ల వారికి సాగు పనుల్లో వెసులుబాటు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మనాగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీతా వెంకటేశ్వర్లు, పెంద్రాతి హనుమంతరావు, ఎడవల్లి పుల్లారావు, బ్యాంకు ఉన్నతాధికారులు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమార్కుల చేతికే మళ్ళీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**నిద్రమత్తులో సంబంధిత అధికారులు**

**మండలమంతా కోడై కూసినా మళ్లీ వారికి కట్టబెట్టడంలో ఆంతర్యం ఏమిటో?**

**జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్.**




**ములుగు, అక్షిత బ్యూరో:** మంగపేట మండలం లోని గత వర్షాకాలం సీజన్ లో నర్సాపూర్ గ్రామంలో ఉన్నటువంటి మ్యాక్స్ సెంటర్ నిర్వాహకులు అవక తవకలకు పాల్పడి వారి సంబంధికుల ఖాతాలోకి ప్రభుత్వం నుంచి డబ్బులు నగదు బదిలీ చేయించుకున్న పరిస్థితి మండలమంతా నెల రోజులపాటు కోడై కూసింది.కొన్ని రకాల నిఘా వర్గాలు గుట్టుచప్పుడు కాకుండా ఎంక్వయిరీలు జరిపినట్లు తెలిసిందే ఇంత జరిగినా మరలా ఈ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు అధికారపార్టీ అండదండలతో ఎన్ని కుంభకోణాలు చేసిన ఎన్ని తప్పులు చేసిన మళ్ళీ వారికే మాక్స్ సెంటర్ లు గవర్నమెంట్ కట్టబెట్టడం చూస్తుంటే సంబంధిత అధికారులు నిద్రమత్తులో ఉన్నట్లు తెలుస్తుందని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారని, జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడల నరేష్ ఆరోపిస్తున్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు నిలిపివేసి నిరుద్యోగులెవరికైనా అప్పగించి ధాన్యం కొనుగోలు నిర్వహించాలని ఆయన అధికారులను కోరారు. తద్వారా అక్రమాలను అరికట్టినవారవుతారని అభిప్రాయపడ్డారు.

# ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత**

**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మండలంలోని శబాష్ గూడెం, నాగపురి,చుంచనకోట, చిట్యాల, గ్రామాలతో పాటు ఆకునూరు, రాంపూర్ గ్రామాలలో చేర్యాల



మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకటాచారి, ఆయా గ్రామాల సర్పంచులు మరియు ఐకెపి అధికారులతో కలిసి ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ప్రకటించిన ధరకే ధాన్యాన్ని అమ్ముకోవాలని, సన్న వడ్లకు బోనస్ 500 రూపాయలు ఇస్తుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కొమ్ము రవి, శెట్టి కొమురయ్య, జానకి కృష్ణ లీల స్వామి, శ్రీశైలం, సంతోష కరుణాకర్, కె శ్రీనివాస్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ఎంపీపీ కర్ణాకర్, ఏపీఎం ఆంజనేయులు, ఏఈఓ లు జి. పూజ, వివో అధ్యక్షురాళ్లు, సిసి లు కోతి యాకూబ్, దేవయ్య, నర్సింలు, మరియు వివోఏలు, మహిళా సంఘాలవారు, ఆశ వర్కర్లు, హమాలి వర్కర్స్, రైతులు తదితరులు పాల్గొన్నారు.






# 12 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**- మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్**

**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలింపును టాస్క్ ఫోర్స్,మద్దూర్ పోలీసులు సంయుక్తంగా అడ్డుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి:

బి. వెంకటేష్ (తండ్రి నరసప్ప), నివాసం రాజ కాలనీ, మద్దూర్ – చుట్టుపక్కల గ్రామాల్లో తక్కువ ధరకు పిడిఎస్ బియ్యం సేకరించి అక్రమంగా కర్ణాటకకు తరలిస్తుండగా, పల్లెర్ల గ్రామ శివారులో అశోక్ లేలాండ్ వాహనంలో 40 బ్యాగులు (సుమారు 12 క్వింటాళ్లు) బియ్యం తరలిస్తుండగా తెల్లవారు జామున పట్టుకొని వాహనాన్ని, బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం విచారణ జరిపి, డిటి పంచనామా పూర్తి చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ ఉంచినా, రవాణా చేసినా లేదా ఇతరులకు అమ్మినా, అలాంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం దరఖాస్తు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** మిర్యాలగూడ మునిసిపల్ నలుగురు కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం సోమవారం ఆరుగురు దరఖాస్తు చేసుకోవడంతో ఇప్పటివరకు మొత్తం దరఖాస్తులు వచ్చినట్టు మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ సోమవారం సాయంత్రం తెలిపారు. సోమవారం అనుభవజ్ఞుల కోటా కింద ఉబ్బపల్లి కాశయ్య, మైనారిటీ కోటా కింద ఎండి. ఫకృద్దీన్ అస్లాం, అనుభవగ్నుల కోటా క్రింద మరొక, అనుభవగ్నుల క్రింద ఎస్.జగన్మోహన్ రావు, మైనారిటీ మహిళ కింద మాజీ కౌన్సిలర్ సాదేఖబేగం, మైనారిటీ జనరల్ కింద ఎండి.అబ్దుల్ ఖాదర్ లు దరఖాస్తు చేసుకున్నట్టు ఇప్పటివరకు మొత్తం 10మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తులను మేనేజర్ ఎన్నికల అధికారి జి. జ్ఞానేశ్వరి స్వీకరించారు.

